అన్ని బీసీ కులాలకు రూ.లక్ష ఇవ్వాలి

నవతెలంగాణ-దామరచర్ల

అన్ని బీసీ కులాలకు రూ.లక్ష ప్రోత్సాహక నిధులను ప్రభుత్వం ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.వినోద్ నాయక్ డిమాండ్ చేశారు. దామరచర్లలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం బీసీలకు ఇస్తున్న రూ.లక్షను ప్రస్తుతం 15 కులాలకే పరిమితం చేసిందని చెప్పారు. బీసీ వర్గాలలో ఉన్న సుమారు 136 కులాలకు కూడా వర్తింపజేయాలన్నారు. ఈనెల 20వ తేదీన దరఖాస్తులకు చివరి తేదీ ప్రకటించడం లబ్ధిదారులకు ఆందోళన కలిగిస్తుందని వారన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత, మీ సేవలో ధ్రువీకరణ పత్రాల కోసం లబ్ధిదారుల అవస్థలు పడుతున్నారని చెప్పారు. జులై 15వ తేది వరకు గడువు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పాపా నాయక్, దయానంద్, ఎర్రనాయక్, కోటిరెడ్డి, ఖాజా, మొహిదీన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శనివారం 17 జూన్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	42.5°	25.4°
సూర్యాపేట	42.1°	32.2°
యాదాద్రిభువనగిరి	44.3°	36.6°

సఫాయిలు మీకు సలాం

- వారి శ్రమతోటే పేటకు అవార్డుల పంట
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

సఫాయిలు మీకు సలాం చేస్తున్నా.. పట్టణాభివృద్ధిలో మీ పాత్ర కీలకమని, మీరందిస్తున్న సేవలతో సూర్యాపేట పురపాలక సంఘం రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అవార్డులను అందుకుందని, అందులో మీ శ్రమ మీ సేవాతత్పరత దాగి ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.రాష్ట్రవతరణ దినోత్సవ శతాబ్ది వేడుకలలో బాగంగా శుక్రవారం పట్టణంలో నూతనంగా ప్రారంభించిన మహాప్రస్థానంలో వినూత్నంగా జరిగిన పట్టణప్రగతి సంబురాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ రోజు పట్టణాభివృద్ధిలో ప్రధాన భాగస్వామ్యం సఫాయి కార్మికులది ఉందన్న వాస్తవాన్ని విస్మరించరాదన్నారు.వారి శ్రమకు గుర్తింపుగా సూర్యాపేట పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగినికి కరోనా సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకు జాతీయ స్థాయిలో పురస్కారం అందుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అందుకు కొనసాగింపుగా శానిటేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనపరచడంతో పాటు విధుల్లో క్రమ శిక్షణకు గుర్తింపుగా మరి కొద్ది గంటల్లో హైదరాబాద్ లో రాష్ట ఐటి మరియు పురపాలక శాఖామంత్రి తారకరామారావు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవడం అభినందనీయమన్నారు.ఇప్పటికే సూర్యాపేట జాతీయస్థాయిలో మూడు ,రాష్ట్ర స్థాయిలో ఒకటి పొందగా పట్టణంలో నూతనంగా నిర్మించి నేడు ప్రారంభించుకున్న మహాప్రస్థానం, ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుండి మున్సిపల్‌చైర్‌పర్సన్‌పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, కమిషనర్ రామానుజులరెడ్డి అవార్డులు అందుకోబోవడం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పట్టణ-ప్రగతికి ఒక దిక్సూచి లాంటిదని పేర్కొన్నారు.నేడిక్కడ నిర్మించిన మహాప్రస్థానం భవిష్యత్ తరాలకు ఒక ఐకాన్ గా నిలబడుతుందన్నారు.అద్దె ఇళ్లలో ఉంటూ ఆ ఇంట్లో మరణాలు సంభవించినప్పుడు పడే బాధ వర్ణణాతీతంగా ఉంటుందన్నారు.తెలంగాణ వస్తే ఏమోస్తుందని, ఇప్పటికి అక్కడక్కడా వాగే మూర్ఖులకు జిల్లాకేంద్రంగా మారిన సూర్యాపేట అక్కడ నిర్మిస్తున్న సమీకృత కలెక్టర్ భవనాల సముదాయం,సూర్యాపేట పట్టణం ప్రవేశంతో నిర్మించిన మెడికల్ కలశాల కాళేశ్వరం నుండి పెన్‌పహాడ్ మండలం రావిచెరువు వరకు 380 కిలోమీటర్ల దూరం నుండి పారుతున్న సాగు నీరని మొహం మీద చెంప చెల్లుమనిపించేలా ఉండాలన్నారు.24 గంటల నిరంతర విద్యుత్ సంగతి కళ్లెదుటే సాక్షాత్కరిస్తున్నప్పుడు మనం చెప్పేది ఏముండదని 2014కు పూర్వం పట్టణ ప్రజలకు మూసి కంపుకొడుతున్న నీటినుండి విముక్తి లభించిందని చెప్పాలన్నారు.ఈ సందర్భంగా పలువుర్ని ఆయన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,వైస్‌చైర్మెన్ పుట్ట కిశోర్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు,ఇండ్ల స్థలాల సాధన కోసం
18 నుండి 27 వరకు రాష్ట్ర వ్యాపిత బస్సు జాతా

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య



నవతెలంగాణ - భువనగిరి

ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాపితంగా ఈనెల 8 నుండి 27 వరకు 10 రోజుల పాటు బస్సు జాతా నిర్వహించనున్నట్టు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయంలో దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా అనేక మంది కార్మికులు,పేదలు గుడిసెలు వేసుకొని భూపోరాటాలు నిర్వహిస్తున్నారని అయినా ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని ప్రభుత్వానికి పేదలు కనబడడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేనివారు 30 లక్షల మంది ఉన్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వానికి ప్రభుత్వ భూములను బడా పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేయడంలో ఉన్న ప్రేమ పేదలకు సహాయం చేయడంలో లేదని విమర్శించారు. ప్రభుత్వ భూములను రియల్టర్లు,పారిశ్రామిక వేత్తలు ఆక్రమించుకుంటున్న ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.రాష్ట్ర వ్యాపితంగా 67 కేంద్రాలలో నిలువ నీడ కోసం కార్మికులు,పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారని వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల ఇండ్ల స్థలాల సాధన కోసం ఈ నెల 18 న మహబూబాబాద్ లో ప్రారంభమైన బస్సు యాత్ర ఈ నెల 27న రంగారెడ్డి జిల్లాలో ముగుస్తుందన్నారు. బస్సు జాతాలో ప్రజాసంఘాలు ,అభ్యుదయ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఉపాధ్యక్షులు ఎండి పాషా, గొరిగే సోములు, సహాయకార్యదర్శులు బోడ భాగ్య, మాయ కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు రాదారపు మల్లేశం, పుప్పాల గణేష్, పోతరాజ్ జహంగీర్,మంచాల మధు పాల్గొన్నారు.

రైతులకు బేడీలు వేసిన ...
బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు

- మాజీ మంత్రి కుందూరు జనారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

అన్నం పెట్టె రైతులకు బేడీలు వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెపుతారని మాజీ మంత్రి కుందూరు జనారెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో జానారెడ్డి తనయుడు జయవీర్ చేపట్టిన గిరిజన చైతన్య యాత్ర మూడవ రోజుకు చేరింది. మండలంలోని నాయినవాణికుంట తాండ, నీమానాయక్ తండా, మళ్ళవాణికుంట తాండ, ఊరబావి తండా, పూల్యతండ, బెట్టేలా తాండ, కుంకుడు చెట్టుతండాలో జయవీర్ చేస్తున్న పాదయాత్రలో తన తండ్రి కుందూరు జనారెడ్డి, అన్నయ్య రఘువీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఐదు లక్షలు, ప్రతిమహిళకు 500 లకే గ్యాస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ. 2లక్షలు ఏకకాలంలో రుణ మాఫీ వంటి పథకాలు అమలావుతాయన్నారు. తెలంగాణలో మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామని, దానికి గాను ప్రతి కార్యకర్త పాటుపడాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం పీసీసీ నంబర్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపి శంకర్‌నాయక్, మండల అధ్యక్షులు పబ్బు గిరి, జిల్లా నాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, పుచ్చకాయల రమణారెడ్డి, ఎంపీటీసి గోదాల నారాయణరెడ్డి, సర్పంచ్ తుమ్మలపల్లి లలిత వెంకట్‌రెడ్డి, కల్లూరీ వెంకటేశ్వరెడ్డి, పిపిఎస్ డైరెక్ట్ చీనా నాయక్, పాల్తీ శ్రీనునాయక్, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎస్సి సెల్ అధ్యక్షులు దండు బిక్షం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కిలారీ మురళికృష్ణ, శిశుపాల్‌రెడ్డి, సల్లా హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులకు చట్టాలపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు

నవతెలంగాణ-నల్లగొండ

న్యాయవాదులకు వివిధ చట్టాలపై అవగాహణ సదస్సులు నిర్వహిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి అన్నారు. శుక్రవారం కోర్టు భవనంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐకాన్ ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉచిత క్యాంపులను న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉపయోగించుకోవాలని కోరారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన ఐకాన్ ఆస్పత్రి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పనిగల రవికుమార్, ఉపాధ్యక్షులు అయిత గోని లాలయ్య, మోర ప్రవీణ్ కుమార్, ఐకాన్ ఆస్పత్రి డాక్టర్లు రవిశంకర్, అడ్వకేట్లు, సిబ్బంది పాల్గొన్నారు.







మా వడ్లు ఇంకెప్పుడు కొంతరు?

- ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా కల్లాల్లోనే యాసంగి ధాన్యం
- పడిగాపులుగాస్తున్న రైతులు

చీడపీడలను ఎదిరిస్తూ..ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ.. ఆరుగాలం కష్టపడి పండించిన రైతు ధాన్యం అమ్ముకునేందుకు నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందంటూ చెపుతున్న మాటలకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న తీరు అందుకు విరుద్ధంగా ఉందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మా వడ్లు ఇంకెప్పుడు కొంతరని రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు?.ముందు తూకం వేసిన రైతులకు ఓ రకమైన చివర వరకు మిగిలిన రైతులకు మరొక రకమైన రూల్స్ విధిస్తున్నారని రైతులు వాపోతున్నారు.

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా రబీలో పండించిన పంట అమ్ముడు పోకపోయనే అని రైతులు దిగాలు చెందుతున్నారు.హమాలీలు,లారీల కొరత, మిల్లర్ల కొర్రీలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.తెచ్చిన ధాన్యం తూకం కాక, తూకమైన ధాన్యం మిల్లులకు తరలక, మిల్లుకు పోయిన ధాన్యానికి డబ్బులు రాక గ్రామాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులు చెప్పనలవిగా ఉన్నాయి. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ నాయకులు మరోవైపు రైతు సంబరాలు నిర్వహిస్తుండడంలో అర్థం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. మండలంలో అధికార పార్టీకి చెందిన పాలకవర్గం ఉన్నచోట ఓ రకంగా ప్రతిపక్ష పార్టీల పాలకవర్గం ఉంటే మరొక రకంగా ధాన్యం తరలింపు విషయంలో వివక్ష చూపుతున్నారని సర్వేలు రైతులు ఆరోపిస్తున్నారు. పండించిన ఒట్లను దగ్గం చేసి తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసినా అధికారులకు, ప్రజాప్రతినిధులకు చీమ కుట్టినట్టైనా లేదని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలోని సర్వేలు గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి 470 మంది రైతులు ధాన్యం తీసుకురాగా ఇప్పటికీ 250 మందికి చెందిన ధాన్యం మాత్రమే తూకం వేశారు.ధాన్యపు రాశులు పోసి రెండు నెలలు కావస్తున్న ఇప్పటికి 190 మంది రైతుల ధాన్యం కుప్పలు కొనుగోలు కేంద్రాల్లోనే మూలుగుతున్నాయి.వారానికి ఒక్క లారీ(800ల బస్తాల)ధాన్యం తరలిస్తున్న దుస్థితి నెలకొంది.పరిస్థితిని గమనించిన హమాలీలు గిట్టుబాటు కావడం లేదని వెళ్లిపోయారు.లారీల కొరతను నివారించే తమను ఈ పరిస్థితి నుంచి గట్టెక్కించాలని రైతుల పక్షాన స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గుజ్జ పీఏసీఎస్ చైర్మెన్ దొడ యాదిరెడ్డి కలిసి వేడుకున్నారు.అధికారులతో మాట్లాడి పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే 'కుప్పకు దండం పెట్టు అవే పోతాయి'అని వ్యంగంగా మాట్లాడినట్టు రైతులు ఆరోపిస్తున్నారు.

లారీల కొరత నివారించాలి
దొడ యాదిరెడ్డి గుజ్జ పీఏసీఎస్ చైర్మెన్




లారీల కొరత తీవ్రంగా ఉంది.వారానికి ఒక లారీ ధాన్యం మాత్రమే వెళుతుంది. తూకం వేసి ఎక్కువ రోజులు ఇక్కడే నిల్వ ఉంచడంతో తూకంలో తేడా వస్తుంది.మిల్లు యజమానులను బతిలాడిన పట్టించుకోవడం లేదు.ఎమ్మెల్యే గారు వివక్షను విడనాడాలి.లారీల సంఖ్య పెంచాలి ధాన్యాన్ని తొందరగా తరలించాలి. తూకం వేసిన ధాన్యానికి రైతుల ఖాతాల డబ్బులు జమ చేయాలి.

. నెల 15 రోజులైనా తూకం వేయడం లేదు
రైతు ఉప్పరగొని రాజు లింగంవారి గూడెం



16పుట్ల ధాన్యం తెచ్చి కుప్పపోసుకొని నెల 15 రోజులు అయింది.తూకం వేయడం లేదు.మిల్లర్లు వారాని ఒక లారి దిగుమతి చేసుకోవడంతో 30 మంది హమాలీలు ఉంటే గిట్టుబాటు కావడం లేదని వెళ్లిపోయారు.హమాలీల కొరత లాలరీల కొరత తీవ్రంగా ఉంది. పరిష్కరించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.

. ఖరీఫ్ సాగు వెనుకబడిపోతుంది
రైతు వెల్లంకి వెంకటేశం మర్రిగూడెం



యాసంగి పంట అమ్ముడుపోవడం లేదు. ఖరీఫ్ సాగు వెనుకబడిపోతుంది.పది పుట్ల వడ్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది.లారీలు,హమాలీల కొరత వల్ల తూకం కావడం లేదు. తూకం అయిన ధాన్యమే ఇక్కడ చెదలు పట్టిపోతుంది. ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసినా ఫలితం లేదు.ధాన్యాన్ని వెంటనే తరలించి మా సమస్యను పరిష్కరించాలి.

అర్హులందరికీ ఇండ్లు,స్థలాలు, 'డబుల్' ఇండ్ల సాధన కోసం
18 నుండి 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే బస్సు జాతాను జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో ఇండ్లు,స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి, పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికీ వెంటనే కేటాయించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈనెల 18 నుండి 27 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బస్సుజాతాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లవుతున్నా పేదవాడికి సొంతిండ్లు లేకపోవడం, పేద ప్రజల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతుందన్నారు. ఉండడానికి ఇండ్లులేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇండ్లులో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇండ్లు కల్పించాలనే భారత రాజ్యాంగస్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇండ్లు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.ఇండ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సొంత ఇంటి స్థలం ఉన్నవాళ్ళకు ఇండ్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు ఆర్థిక సాయం చేస్తామని గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించారని దానిని రూ.5 లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలన్నారు.ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి నిర్మాణవ్యయం ఇవ్వాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో 26 జిల్లాల్లో 61 కేంద్రాల్లో, 48 వేల మంది పేదలు ఇండ్లు వేసుకొని నివాసముంటున్న వారినందర్ని అర్హులుగా గుర్తించాలని కోరారు.జీవో నెంబర్ 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు క్రమబద్ధీకరణ చేసి వెంటనే అమలు చేయాలని తెలిపారు. 2020 కంటే ముందే ఇండ్లు కట్టుకొని ఉండాలనే నిబంధనలతో పాటు లబ్దిదారుల పేరు మీద ఏదైనా ఒక ఆధారం ఉండాలనే తిరకాసు పెట్టిందన్నారు.ఫలితంగా ప్రస్తుతం ఇండ్లు నిర్మించుకున్న పేదలకు ఈ జీవో ప్రకారం పట్టాలు పొందే అవకాశం లేకుండా పోతుందని చెప్పారు.రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు, ఇతర కార్పొరేటు, రియల్ ఎస్టేట్ సంస్థలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం పూనుకుంటున్నదన్నారు.ప్రభుత్వ జీవోల్లో ఉన్న అస్పష్ట నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. గుడెసెలు వేసుకున్న పేదలను తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి, అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో పక్కా ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారందరికీ ఇంటి పట్టాతోపాటు ఇంటి నెంబరు, కరెంటు మీటరు, వాటర్ కనెక్షన్లు, నిర్మాణంతో పాటు, గృహలక్ష్మీ పథకం కింద ఆర్థికసాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఇండ్లు, స్థలాలు, డబుల్ బెడ్రూం సాధనకై జులై 3 న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ధర్నాకు ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున వ్యక్తిగత దరఖాస్తులు ప్రజలందరి తో పెట్టిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున పేదలు భాగస్వాములు కావాలని కోరారు. ఈనెల 18న జిల్లాలోని కోదాడ మండలం కాపుగల్లుకు రాష్ట్ర బస్సు యాత్ర రానున్నదని చెప్పారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జునరెడ్డి, సీఐటీయూ సీనియర్ నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్గూరి గోవింద్, మడ్డి అంజిబాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్,జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పులవెంకన్న, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ,వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెలిది పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రయివేట్ కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించేందుకోసం ఓ ప్రత్యేకమైన నియంత్రణ చట్టం తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రయివేట్ పాఠశాలలు పుట్టగొడుగుల ఎక్కడబడితే అక్కడ పుట్టుకొస్తున్నాయని, కార్పొరేట్ రేంజ్‌లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి పాఠశాలల పైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన ఫీజు నియంత్రణ చట్టం తీసుకువచ్చి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, నిఖిల్, అంజి, మధు, రాథోడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

రైతులు చెరువు మట్టిని పొలాలకు తోలుకోవచ్చు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రైతులు చెరువు మట్టిని రైతులు పొలాలకు తోలుకోవచ్చని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయనమాట్లాడారు.రైతులు ఆయా గ్రామాల పరిధిలో ఉన్న చెరువుల మట్టిని వారి పొలాల్లోకి తోలుకోవచ్చన్నారు.అధికారులు రైతులకు ఇబ్బందులు కలిగించొద్దన్నారు.చెరువులలో పెద్ద పెద్దగుంతలు కాకుండా మామూలుగా గుంతలు ఏర్పాటు చేసుకొని తీసుకెళ్లవచ్చన్నారు.కృష్ణా,గుంటూరు నుండి వచ్చే బయోమందులను అధికారులు అరికట్టాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.నకిలీ విత్తనాలు రాకుండా అధికారులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సింగతల సైదమ్మ,చేకూరి రాజారావు,రణపంగు కాశమ్మ, వల్లభనేని విజయలక్ష్మీ,మచ్చ వెంకటేశ్వర్లు, సయ్యద్ హబీబ్‌బాబా,సర్పంచులు, ఎంపీడీఓ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



బీసీ కులాలందరూ దరఖాస్తు చేసుకోవాలి

● ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేసీఆర్ ప్రభుత్వం అందించే లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కోసం బీసీ కులాలు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తిదారులకు పనిముట్లు కొనుగోలు చేసుకునేందుకు, స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సాయంకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 20వ తేదీన చివరి గడువుగా ఉందన్నారు. ఆలోగా బీసీ కులాలందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లయితే ఇప్పుడు కాకపోతే భవిష్యత్తులో కూడా ఆర్థిక సాయం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. బీసీ కేటగిరీలో ఉండే కులాల వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వైభవంగా పట్టణం ప్రగతి దినోత్సవం

● పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో పట్టణ ప్రగతి దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 8 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణానంతరం నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన రంగోలి పోటీలను శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదీరెడ్డి, కమిషనర్ రమణాచారి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్లు, నాయకులు తిలకించారు. అనంతరం అందంగా అలంకరించిన మున్సిపల్ వాహనాలను వివేకానంద స్టాచ్యూ, ఎన్టీఆర్ విగ్రహం, శివాజీనగర్, రామగిరి గడియారం సెంటర్, దేవరకొండరోడ్ మీదుగా తిరిగి గడియారం సెంటర్ చేరుకొని అక్కడ నల్లగొండను ప్రతిబింబించేలా మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ర్యాలీ ఆసాంతం పూలతో అలంకరించిన వాహనంలోఎమ్మెల్యే కంచర్ల, చైర్మన్, కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రజలకు అభివాదం తెలియజేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో గిరిజన బంధును ప్రకటించాలి

● అంబేద్కర్ విగ్రహం ముందు

టీజీఎస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-హాలియా



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో గిరిజన బందును ప్రకటించి జీవో తీసుకురావాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ గిరిజన సంఘం అనుముల మండల, హాలియ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గిరిజన బందు ఇవ్వాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గిరిజనులకు గిరిజన బంధు అమలు చేస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా గిరిజనులకు గిరిజన బందు జీవో తీసుకువచ్చి అమలు చేయడం లేదన్నారు. రేపు జరిగే తెలంగాణ దశాబ్ది గిరిజన ఉత్సవాలలో గిరిజన బందును ప్రకటించి జీవో తీసుకొచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపొడి ధనమ్మ, తెలంగాణ గిరిజన సంఘం అనుముల మండల అధ్యక్ష, కార్యదర్శులు నేనావత్ అశోక్ నాయక్, రమావత్ రామునాయక్, హాలియా పట్టణ అధ్యక్షురాలు జటావత్ చిట్టి బాయ్, ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌నగర్ గ్రామానికి ఐఎస్ఓ అవార్డు

● మంత్రుల చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామపంచాయతీగా ఎన్నికగావడంతోపాటు రాష్ట్ర స్థాయిలో ఐఎస్ఓ అవార్డు దక్కింది. హైదరాబాదులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను గ్రామ సర్పంచ్ భోగివిల్లి వెంకటరమణ చౌదరి (బాబీ), కార్యదర్శి అనితలు పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత, ఓడిఎఫ్ నిర్వహణ, పల్లె ప్రగతి వైకుంఠదామం, పార్కు, మౌలిక వసతులు కల్పన లో మెరుగైన సేవలు అందించేందుకు అవార్డు దక్కిందని సర్పంచ్ తెలిపారు. అవార్డు దక్కడం పట్ల సంతోషంగా ఉందని ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని, పనిచేసి గ్రామాన్ని మరింత అభివృద్ధి పదంలో తీసుకెళ్తారని సర్పంచ్ తెలిపారు. అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యే భాస్కరరావు, ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయ సింహారెడ్డి, ఎంపీపీ నూకల చర్ల హనుమత్ రెడ్డి, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నల్లగొండ కలెక్టరేట్ : ప్రభుత్వ వికలాంగుల బాలుర కళాశాల వసతి గృహంలో ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీసీ పీడీ కృష్ణవేణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంవత్సరం 2023-24కు సంబంధించి శారీరక వికలాంగులు, అందులు, బదిరులు, ఇంటర్మీడియట్, ఆపై చదువులు చదివేవారు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించి నల్లగొండ పట్టణంలో చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తుతో పాటు కళాశాలలో చెల్లించిన ఫీజు రసీదు, అంగవైకల్యం సూచించే వైద్య ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, అంగవైకల్యం సూచించే పాస్పోర్ట్ సైజు ఫోటోలు రెండు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పదవ తరగతి మార్కులమేమోతో జిల్లా సంక్షేమ అధికారి మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల, శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. వివరాలకు 9154759888 సంప్రదించాలని పేర్కొన్నారు.

పద్మకు ఉత్తమ అవార్డు అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ మెప్మా ఇన్చార్జి టీఎంసీ పద్మకు పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రం అందజేసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల దరి చేరడానికి మెప్మా సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే పని విధానాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ధనలక్ష్మి , మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మెన్ మురారిశెట్టి ఉమా, ఇతర కౌన్సిలర్లు, మెప్మా ఆర్పీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దేశం చూపు తెలంగాణ వైపు

● అభివృద్దే లక్ష్యంగా కేసీఆర్ పాలన

● దశాబ్ది ఉత్సవాల్లో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న తెలంగాణ వైపు దేశం చూస్తుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఏఆర్సీ ఫంక్షన్ హాల్‌లో పట్టణ ప్రగతి దినోత్సవం నిర్వహించారు. అంతకుముందు ఎన్ఎస్పీ క్యాంపు నుండి రాజీవ్ చౌక్ మీదుగా ఏఆర్సీ ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మహిళలు బతుకమ్మలతో కోలాట ప్రదర్శన నడుమ ర్యాలీ చేపట్టారు. ఉత్సవాలు జరిగే చోట జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గేయాన్ని ఆలపించారు. పట్టణ ప్రగతి దినోత్సవంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ విద్య వైద్యం పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెంది దూసుకెళుతుందన్నారు. తెలంగాణకు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ తెలంగాణను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి పల్లెలను ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే భాస్కరరావు పట్టుబట్టి ప్రభుత్వం నుండి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అందరిని ఆదుకుంటున్న కేసీఆర్ను, మిర్యాలగూడను అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న భాస్కరరావును మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు.

మిర్యాలగూడ రూప్ రేఖలు మారుస్తాను

అభివృద్ధికి రాజకీయాలు అతీతంగా సహకరించాలి

పట్టణ ప్రగతి దినోత్సవంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ పట్టణ రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నానని, దీనికి రాజకీయల అతీతంగా సహకరించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. 2014 ముందు మిర్యాలగూడ పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మిర్యాలగూడ పట్టణ రూపురేఖలు మారుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రవీంద్ర భారతి ఇండోర్ స్టేడియం నిర్మించానని, అంబేద్కర్ భవనం సేవాలాల్ భవనం జ్యోతిరావు పూలే భవనాలు పూర్తి అయ్యే దశలకు చేరుకున్నాయని వచ్చే నెలలో కేటీఆర్ పర్యటనతో వాటిని ప్రారంభిస్తామని తెలిపారు. నల్లగొండ రోడ్డు విస్తరణ పూర్తి అయిందని తెలిపారు. రోడ్డు విస్తరణలో ఇల్లు షాపులు కోల్పోయిన వారికి పరిహారం అందిస్తామని చెప్పారు. మిర్యాలగూడ పట్టణానికి వచ్చే ప్రధాన ముఖద్వారాలలో ఆహ్లాదాన్ని అందించే ఆర్చీలను నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలను పక్కన పెట్టి పట్టణాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని, దీనికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం సమ భావన సంఘాలకు రుణాలు పంపిణీ చేశారు. ఉత్తమ సేవలందిస్తున్న మున్సిపల్ సిబ్బం, ఉద్యోగస్తులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, కమిషనర్ రవీంద్ర సాగర్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మన పట్టణ ప్రగతియే దేశానికి ఆదర్శం

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మన పట్టణ ప్రగతియే దేశానికి ఆదర్శమని, పట్టణ ప్రగతి ద్వారా పట్టణాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పట్టణాల సమగ్రాభివృద్ధి కావడం జరిగిందన్నారు. ప్రతినెలా గ్రామాల అభివృద్ధి కోసం రూ.339 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.148 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. పట్టణాల్లో నివసించే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం



దేవరకొండ

ప్రారంభించిన "పట్టణ ప్రగతి"లో భాగంగా చేపడుతున్న పలు వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రంలోని పట్టణాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. అభివృద్ధిలో అధికారుల పాత్ర మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, తాసిల్దార్ రాజు, మేనేజర్ ప్రశాంతి, ఏఈ రాజు, నరేష్, స్థానిక కౌన్సిలర్ తస్కిన్‌సుల్తానా, పొన్నబోయిన భూదేవిసైదులు, మహమ్మద్ రైస్, మూడవత్ జయప్రకాష్ నారాయణ, చిత్రం శ్రీవాణిప్రదీప్, షాగుఫనాజ్ ఇలియస్, చెన్నయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

గెలిచినా ఓడినా నిత్యం ప్రజల్లోనే ఉన్నా

ప్రజా సంక్షేమమే నా ఎజెండా

పట్టణ ప్రగతి ఉత్సవాలలో ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : గెలిచినా ఓడిన నిత్యం ప్రజల్లోనే ఉండి వారి సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో పట్టణ ప్రగతి



నకిరేకల్

ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత నాయకుడి అరాచకాలతో నకిరేకల్ ప్రజలు తల్లడిల్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న నాయకుడు సొంత ప్రయోజనాల కోసమే నిధులు దారి మళ్ళించాడని పేర్కొన్నారు. అడగకుండానే అన్ని ఇచ్చే ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నా కూడా సొంత ఎజెండాతో నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారన్నారు. నేడు వివాదాలకు, అరాచకాలకు తావు లేకుండా నియోజకవర్గం ప్రశాంతంగా ఉందన్నారు. తాను గెలిచిన నాటి నుండి సుమారు 90 కోట్లతో నకిరేకల్ పట్టణాన్ని అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. పని చేసే వారిని నిత్యం మీకోసం అండగా ఉండే ప్రభుత్వాన్ని ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమ యాదగిరి, తహసిల్దార్ ప్రసాద్, కమిషనర్ బాలాజీ, నాయకులు పెండెం సదానందం, ప్రగడపు నవీన్ రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చిట్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ అగ్రభాగాన నిలిపేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. శుక్రవారం సామ లక్ష్మి పాపిరెడ్డి గార్డెన్స్‌లో దశాబ్ది



చిట్యాలటౌన్

ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పట్టణ ప్రగతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు, మానవహారం నిర్వహించారు. అక్కడి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు జాతీయ జెండాలతో ర్యాలీని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్ ఖుష్బు గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆదిమల్లయ్య, వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

మరో అవకాశం కల్పిస్తే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే నోముల భగత్

నాగార్జునసాగర్ : రానున్న రోజుల్లో ప్రజలు ఆశీర్వదిస్తే జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలోని రెడ్డి



నాగార్జునసాగర్

ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడారు. నాగార్జునసాగర్ ని నందికొండ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసి ఏళ్ల తరబడి నివాసముంటున్న వారి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. మెప్మా బ్యాంకు నుండి 10 సంఘాలకు ఒక కోటి పది లక్షల రూపాయలు అందించారు. అనంతరం కౌన్సిలర్లకు, ఉత్తమ సేవలందించిన మున్సిపాలిటీ సిబ్బందినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రాం చందర్ నాయక్, ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జడ్పిటిసి అబ్బీడి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కర్ణ అనుష శరత్ రెడ్డి, ఎంపీపీలు బొల్లం జయమ్మ, మంచికంటి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్, కర్ణ బ్రహ్మానందరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గజ్జల లింగారెడ్డి,మునిసిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్ బిన్నీ, స్పెషల్ ఆఫీసర్ రాజ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణయ్య, కౌన్సిలర్లు రమావత్ మంగతా నాయక్, దేగల శిరీష, రమేష్ జి, ఆదాసు నాగరాణి, నల్లబోతు వెంకటయ్య,మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ బిల్లు, ఇంటి పన్నుతో సంబంధం లేకుండా ప్లాట్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

● వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య

నవతెలంగాణ- నల్లగొండ డెస్క్

ఇండ్ల స్థలాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విషయంలో ఈ నెల చివరి వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున గతంలో ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు పొందిన లబ్ధిదారులకు ఇంటి బిల్లు, కరెంట్ బిల్లుతో సంబంధం లేకుండా అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి పేదలకు సహకరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మాడుగులపల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడారు. గత ఎన్నికల్లో వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. వ్యవసాయంలోకి యంత్రాలు రావడంతో కూలీల పని దినాలు తగ్గిపోయాయన్నారు. ప్రభుత్వం ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇస్తూ ఇండ్ల స్థలాలు ఉన్న ప్రతి వ్యక్తికి ఇండ్లు నిర్మించుకోవడం కోసం మూడు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ హామీని నెరవేర్చడంలో ఇంటి పట్టా సర్టిఫికెట్ ఉన్న వారందరికీ ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్‌ను



నమోదు చేసుకోవడం కోసం ఇంటి బిల్లు, కరెంట్ బిల్లు జతపరచాలని నిబంధనను సడలించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200 రోజులు పని కల్పిస్తూ రోజుకు 600 రూపాయలు వేతన ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పనిని పట్టణ ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పిల్లుట్ల సైదులు, మాడుగులపల్లి మండల కార్యదర్శి బొంగర్ల వెంకన్న, కుక్కడం గ్రామ అధ్యక్షులు ఎస్‌కే.అమీదా, కార్యదర్శి నకిరేకంటి సూరయ్య, నాయకులు నూక పొంగ లింగయ్య, బొంగర్ల నాగేంద్ర, బొంగర్ల కావ్య, వల్లపు దాసు నీలమ్మ, ఎండి.ఆజాం, నకిరేకంటే లాలు బహదూర్, తండా సులోచన, ఎండి.బాబా తదితరులు పాల్గొన్నారు.

ఉపా కేసులను ఎత్తివేయాలి

● కేవీపీఎస్ జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ మేధావి ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు మరో 152 మంది పై పెట్టిన అక్రమ ఉపా కేసులను తక్షణమే ఉపసంహరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగర్జున ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అనేక మంది సివిల్స్ విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు ప్రజాస్వామిక ఉద్యమాలకు పాఠాలు నేర్పుతూ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా ఉన్న ప్రొఫెసర్ హరగోపాల్ పై ఉపా కేసు పెట్టడడం సరైంది కాదని తెలిపారు. వృద్ధాప్యంలో ఆయన ఏ ప్రభుత్వ సంస్థలను కూలుస్తాడని ఆయనపై ఉపా కేసులు పెట్టారని ప్రశ్నించారు. ఎప్పుడో మావోయిస్టులతో సమావేశమైనట్లు ఆధారాలు ఉంటే అప్పుడే ఎందుకు అరెస్ట్ చేయలేదని, ఉద్దేశ్యపూర్వకంగానే ప్రజాఉద్యమాలను అణిచివేసే కుట్రల్లో భాగమే ఈ ఉపా కేసులు అని విమర్శించారు. తక్షణమే ఆ ఉపా కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ కేసులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కేవీపీఎస్ కోరింది.

మంచినీళ్ల పండగ, హరితహారంను జయప్రదం చేయండి

మిర్యాలగూడరూరల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 18న మంచినీళ్ల పండగ, 19న హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున జయప్రదం చేయాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల నిర్వహించే మంచినీళ్ల పండగ, హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను ఆమె పంచాయతీ కార్యదర్శులకు తగిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● 24న జిల్లాకు వచ్చే జీపు జాతను జయప్రదం చేయాలి

● సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అంగన్వాడి కేంద్రాలలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ ప్రాజెక్టు సీడీపీఓ నిర్మలకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అంగన్వాడీ సొంత భవనాలు లేక కిరాయిలు నెలనెల ప్రభుత్వం చెల్లించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణాలలో 6వేలు, గ్రామీణ ప్రాంతాల్లో 3వేలు సెంటర్ అద్దెలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 14 రకాల రికార్డు రాయించడం, ఆన్‌లైన్‌లో కొన్ని పనులు చేయించడం సరికాదని, ఆన్‌లైన్ లేదా ఆఫ్ లైన్ ఏదో ఒకటి చేయించాలని అన్నారు. ప్రతి నెల 20 నుండి 25 తేదీలలో



వేతనాలు పడడంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్‌లో ఉన్న టీఏ, డీఏల బిల్లులు ఫ్రీ స్కూల్ మెటీరియల్ సప్లై చేయాలని కోరారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఆదిలాబాద్ నుండి ప్రారంభమైన అంగన్వాడీ ఉద్యోగుల జీపు జాత జూన్ 24 నల్లగొండకు చేరుకుంటుందని ఆ సందర్భంగా జరిగే సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, ప్రాజెక్టు నాయకులు కే. విజయలక్ష్మి, పాదూరి లక్ష్మీ, ముంతాజ్, ఫరీదా బేగం, భారతి, పద్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు రక్తదానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు ఏబీ పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరం కాగా ఆ మహిళ కుటుంబసభ్యులు పట్టణంలోని జనచైతన్య ట్రస్టు సభ్యులను శుక్రవారం సంప్రదించారు.వెంటనే ట్రస్ట్ నిర్వాహకులు పినపరాళ్ల వంశీ, పారా సాయిశివశంకర్‌లు డోనర్ నాగరాజుతో మాట్లాడి కోదాడ బ్లడ్‌బ్యాంక్ వద్దకు పంపించి సకాలంలో మహిళలకు రక్తదానం చేయించారు.మహిళను ఆపద నుండి కాపాడారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులను పలువురు అభినందించారు.

ఘనంగా రుద్రాభిషేకం


నవతెలంగాణ-చివ్వెంల

మండంలోని ఉండ్రుగొండ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీనర్సింహస్వామిఆలయప్రాంగణంలో కొలువైయున్న శ్రీఉమామహేశ్వరస్వామివారికి జ్యేష్టమాసశివరాత్రి సందర్భంగా బ్రహ్మశ్రీ మనోహరశర్మగారి ఆధ్వర్యంలో లఘున్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.భక్తులు అత్యంతభక్తి శ్రద్ధలతో అబిషేకంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.రేపు శ్రీలక్ష్మీనరసింహస్వామివారికి జరుగు సప్తమ వార్షిక జ్యేష్టాభిషేములో అధికసంఖ్యలో పాల్గొనాలని భక్తులను,ఆలయ అభివృద్ధికమిటీ సభ్యులు కోరారు.ఈకార్యక్రమంలో భక్తులు,ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కొడుకు చదవాల్సిన పుస్తకం నా(న్న) కేమి తెలుసు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



డాక్టర్ కిరణ్ యర్రంశెట్టిలో తండ్రిపై ప్రేమ వాత్సల్యం సామాజిక దృక్పథం, సామాజిక బాధ్యత కలగలిపి ఉన్నాయని, ప్రతి కొడుకు నా(న్న)కేమి తెలుసు' అనే పుస్తకాన్ని చదవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాయంలో డాక్టర్ కిరణ్ యర్రంశెట్టి రాసిన నా (న్న) కేమి తెలుసు పుస్తకాన్ని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.కిరణ్ చిన్నతనంలోనే అభ్యుదయ భావాలు, సామాజిక స్పృహ వంట బట్టించుకొని క్లాస్ రూం లో లీడర్ షిప్ మెయింటైన్ చేయడం వల్ల ఆటాపాటల్లో మొదటి స్థానంలో ఉండే వారన్నారు.తాను ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ పశు వైద్యశాల వైద్యునిగా పని చేస్తూ తోటి వైద్య విద్యార్థిగా ఉన్న తన స్నేహితురాలిని డాక్టర్ జయసుధను కులాంతర ప్రేమ వివాహం చేసుకొని సామాజిక అంతరాలు లేని వ్యవస్థ కోసం నిలబడ్డా యువ డాక్టర్ కిరణ్ యర్రంశెట్టి అని కొనియాడారు.పిల్లలు తమ కన్న తల్లి తండ్రుల ఆశలకు అనుగుణంగా క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగడానికి కిరణ్ జీవితమే స్ఫూర్తి దాయకమని తెలిపారు.ఆయన రాసిన స్వీయ రచనలో తన భావవ్యక్తీకరణ, తెలుగు మీదపట్టు, రచన వరవడి, స్నేహితులతో చివరిదాకా ప్రయాణం కిరణ్‌కే సాధ్యమన్నారు.ఈ పస్తకం చదివి తల్లిదండ్రుల ఆశయాలు, పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని కోరారు.తన కుటుంబం, ప్రేమ, స్నేహితుల గురించి రాసిన పుస్తకాన్ని సగం రేటుకు అమ్మి వచ్చిన డబ్బులతో తన ఊరిలో స్కూల్ అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించడం కిరణ్‌కు తన చదివిన పాఠశాలపై ఉన్న గౌరవాన్ని సూచిస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు కోటగోపి, ఎం.రాంబాబు పాల్గొన్నారు.





టిక్కెట్ ఇస్తే గెలుపు నాదే

నవతెలంగాణ-తుంగతుర్తి

రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నుండి నాకు ఎమ్మెల్యే టిక్కెట్ గెలుపు నాదేనని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీచైర్మెన్ మందుల సామేల్ ఆశాభావం వ్యక్తం చేశారు.శుక్రవారం మండలపరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నాటి టీఆర్ఎస్ ఆవిర్భావం నుండి నేటి బీఆర్ఎస్‌లో చురుకైన పాత్ర పోషిస్తూ సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతిపనిని పూర్తి చేశానన్నారు.తెలంగాణ ఉద్యమంలో 2004 నుండి నేటి వరకు తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ వెంట నడిచానని తెలియజేస్తూ తనపై నమ్మకంతో రెండుసార్లు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్‌గా తనకు అవకాశం కల్పించారన్నారు.వచ్చే ఎన్నికల్లో స్థానిక వ్యక్తినైన తాను 60 వేల ఓట్లు ఉన్న మాదిగల బిడ్డగా, వారి ప్రతినిధిగా నాకు అవకాశమిస్తే ఈ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలిచి కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తానని తెలిపారు.అనంతరం తనతో నాటి తెలంగాణ ఉద్యమంలో కలిసి పనిచేసిన పలువుర్ని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో కేతిరెడ్డి రమేశ్‌రెడ్డి, అడ్డగూడూరు మాజీ సర్పంచ్ యాదగిరి, చిప్పలపల్లి రాములు, గొట్టిపర్తి మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య,రాజు, శ్రీను,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

24న కేటీఆర్ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 24 న తిరుమలగిరి మండలకేంద్రంలో జరిగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పాల్గొనే సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు పిలుపునిచ్చారు.శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అధ్యక్షతన మండల విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నిమిత్తం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హాజరుకానున్న ఈ సభకు గ్రామాల వారీగా నియమించిన ఇన్‌చార్జీలు సభ విజయవంతానికి భాగస్వాములై మండలం నుండి 4000 మందికి తగ్గకుండా అధిక సంఖ్యలో తరలించేందుకు కృషి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ప్రతిపక్షాలకు మతిభ్రమించి లేనిపోని నిందలేస్తున్నారన్నారు.ఇది మంచి విధానం కాదన్నారు. ప్రతిపక్షాల నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్,భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడ్‌చర్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గుణగంటి సంతోష్, గ్రంథాలయ గోపగాని రమేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, తునికి సాయిలు,గాజుల యాదగిరి, కొండగడుపుల నాగయ్య, చెరుకు పరమేష్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూపురేఖలను మార్చాం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మున్సిపాలిటీ పరిధిలో నూతన రోడ్డు నిర్మాణం,డ్రైన్లు, ఎల్ఈడీ లైట్లు మున్సిపాలిటీకిట్రాక్టర్ల కొనుగోలు కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ హుజూర్ నగర్ పట్టణ రూపురేఖలను మార్చామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మూడేండ్లలోనే ఇచ్చిన రూ.100 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.అన్ని వార్డులలో నూతన రోడ్లు,డ్రైన్ల నిర్మాణం చేపట్టడమే కాకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచామన్నారు.స్థానిక ఎన్నెస్పీ క్యాంపులో రూ.6 కోట్లతో నూతన వెజిటేబుల్ మార్కెట్ నిర్మాణం చేపట్టామన్నారు .ముత్యాలమ్మ గుడి దగ్గర ఉన్న ఊరచెరువును ట్యాంక్‌బండ్‌గా ఏర్పాటుచేసి సుందరీకరిస్తున్నామన్నారు.త్వరలో పూర్తవుతాయన్నారు.దీంతో పాటు బోటు సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. మున్సిపాలిటీకి నూతనంగా జేసీబీ, ట్రాక్టర్, చెత్తసేకరణకుఆటోలు, వైకుంఠదామం తదితర సౌకర్యాలు కల్పించామన్నారు.రూ.1.20 కోట్లతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశామన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం, ఇటీవల



తిరుమలగిరిలో...

ఏడీజే మంజూరుకు తన వంతు కృషి చేశానన్నారు.పట్టణ పరిధిలోని మాధవరాయనగూడెం, మగ్గంనగర్ ఏరియాలో 26 లక్షల వెచ్చించిబస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామన్నారు.అంతే కాకుండా నియోజకవర్గంలో 3500 కోట్ల రూపాయలతో మూడేండ్లలోనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని రంగాలలో సమతుల్యంగా అభివృద్ధి చేపట్టామన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి మాట్లాడుతూ మూడేండ్లలోనే మున్సిపాలిటీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పనులను పూర్తి చేశామన్నారు 10786 కుటుంబాలకు ఇంటింటికి నల్లా కలెక్షన్ అవ్వడం కోసం కృషి చేశామన్నారు.మూడు కోట్లు 43 లక్షల రూపాయలతో వీధి వ్యాపారులకు ఒకటి,రెండు, మూడు విడతలలో పట్టణ ప్రగతిలో భాగంగా పీఎం సహాయనిధి రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందజేశామన్నారు.5874 పెన్షన్లను మంజూరు చేశామన్నారు.పట్టణ ప్రగతి నిధుల నుండి రూ.30 లక్షలతో పట్టణంలోని ఇందిరాచౌక్ నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు బార్కేడింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులను ప్రకటించింది తెలంగాణలో 26 మున్సిపాలిటీలు అవార్డులు సాధించగా మెరుగైన పారిశుద్ధ్యం మెరుగైన ప్రతిపను ఘనపరిచినందుకు హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి 9వ ర్యాంకు వచ్చిందన్నారు.పట్టణంలోని ప్రభుత్వ బాలల పాఠశాల వద్ద ఫుట్‌పాత్‌పై రూ.5 లక్షల వ్యయంతో 20 స్ట్రీట్ వెల్డింగ్ షాప్ నిర్మాణం చేపట్టి పూర్తి చేశామని తెలిపారు.దశలవారీగా అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ జక్కులనాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు, డీఈఓ యాదయ్య, 28 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మున్సిపల్‌కార్యాలయంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్ జాతీయజెండాను ఎగురవేశారు.అనంతరం తెలంగాణ చౌరస్తా నుండి ర్యాలీ నిర్వహించారు.మున్సిపల్ కార్యాలయంలో బ్యాంకు మేనేజర్లకు, మున్సిపాలిటీ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కమిషనర్ దండు శ్రీనివాస్‌తో పాటు మండల రైతు సమన్వయ కోఆర్డినేటర్ సంకేపల్లి నరోత్తమ్‌రెడ్డి, మున్సిపల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షకిల్ పాషా, కౌన్సిలర్లు, అధికారులు, ఆశ వర్కర్లు, డ్వాక్రా సంఘాల సభ్యులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కస్తూర్బాగాంధీపాఠశాలకు రూ.5 లక్షల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలలో అదనపు తరగతులు నిర్మాణానికి మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేళ్లచెర్వు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా రూ.5 లక్షల చెక్కును ప్రెసిడెంట్ వర్క్స్,యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీకి శుక్రవారం అందజేశారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల కింద గ్రామాలఅభివృద్ధి, ప్రభుత్వపాఠశాలలలో మౌలిక సదుపాయాల కోసం సంస్థ ఎప్పుడు ముందుంటు ందన్నారు.ఈకార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ బేత కల్పనా వీరనాగిరెడ్డి, ప్రెసిడెంట్ శ్రీనివాసరావు,బి ఆర్ఎస్ నాయకుడు గుండా బ్రహ్మారెడ్డి, జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, అడ్వయిజర్ జగన్నాథరావు, మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు,రత్నం, శ్రీహరి పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడదూరంలో తిరుమలగిరి

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంగా తిరుమలగిరి ఏర్పడి నేటికీ ఆరున్నరేండ్లు కావస్తొన్నా అభివృద్ధి మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని సీపీఐ(ఎం),నాయకులు,జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, వంద పడకల ఆస్పత్రి,తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మినీ బస్సుడిపో, ఎక్స్‌రోడ్ నందు ప్రజలకు అందుబాటులో మరుగుదొడ్లు, మూత్రశాలలు, క్రీడాస్థలము, గ్రంథాలయం, పెద్ద చెరువు, మినీ బతుకమ్మ కుంట వంటి ఏవీ అమలు కాలేదన్నారు.దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటూ అధికారపార్టీ మాత్రం సంబురాలు జరుపుకుంటుండడం విడ్డూరంగా ఉందన్నారు.మున్సిపల్ కేంద్రంలో పందులు, కుక్కలు, కోతులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నా యన్నారు.డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు.ఇకపక్క మున్సిపల్ డెవలప్‌మెంట్ కోసం రూ.కోట్ల నిధులు విడుదల చేశామని అధికార పార్టీ నాయకులు చెబుతున్నా తిరుమలగిరిలో అభివృద్ధి జరిగిన దాఖలాల్లేవన్నారు.మున్సిపల్ ఏర్పడడం వల్ల నల్లా బిల్లులు, ఇంటి పన్నులు పెరిగి కనీస కరెంటు బిల్లులు కట్టలేక మధ్యతరగతి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయి వాటితో పాటు సుమారు 3500 మంది గ్రామీణ ఉపాధి హామీ పని లేక వివిధ గ్రామాలకు వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కానీ మున్సిపల్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు కుమ్మక్కై, కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.



రెండో విడత గొర్రెలను పంపిణీ చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రభుత్వం పంపిణీ చేస్తామని చెప్పిన రెండో విడత గొర్రెల పంపిణీ జాడలేదని,వెంటనే పంపిణీ చేయాలని జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వజ్జె వినయ్‌యాదవ్ డిమాండ్ చేశారు.శుక్రవారం రామన్నగూడెంలో పర్యటిస్తున్న సందర్భంగా గొర్ల కాపరుల దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.ఈ క్రమంలో గొర్ల కాపరులు రెండో విడత గొర్రెల పంపిణీ ప్రభుత్వం ఆపిందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.వేల సంఖ్యలో డీడీలు కట్టి నెలలు గడుస్తున్నా వాటికి మిత్తిలు పెరుగుతున్నాయి తప్ప గొర్రెలు మాత్రం రావడం లేదని వాపోయారు. ఇప్పటికే రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభమవుతుందని గొల్ల కురుమలు ఆస్తులు ,బంగారంకుదవ పెట్టి, అప్పులు తెచ్చి డీడీలు కట్టారని, ప్రభుత్వ మాత్రం గొల్ల కురుమల మీద కనికరం లేకుండా వ్యవహరిస్తుందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రెండో విడత గొర్రెలను ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు మేడబోయినయాదగిరి, వాకా శ్రీనివాస్, జాల యాదగిరి, పీరయ్య,ఎల్లాంల కోటి, వజ్జె అజయ్, మన్నెగుర్వయ్య, వజ్జెసాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.

బోధనకే నిర్వచనం శ్రీరామకవచం

- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జులూరు గౌరీశంకర్

నవతెలంగాణ-కోదాడరూరల్



బోధనకే జీవితాన్ని అంకితం చేసి రెండు తరాల విద్యార్థులను తీర్చిదిద్దిన మహోపాధ్యాయుడు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు.బోధనకు, సాధనకు, నిబద్ధతతకు, నిమగ్నతకు నిలువెత్తు ప్రతిరూపంగా నిలిచిన రామకవచం బోధనకే నిర్వచనమయ్యారన్నారు.మన కాలంలో మనం చూసిన మహా బోధకుడిగా కవచం నిలిచిపోతారన్నారు.పట్టణంలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆయన 90 ఏండ్ల నవతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.పూర్వ విద్యార్థిగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ ఆయనకు పాదాభివందనం చేశారు.ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ బోధనకే జీవితాన్ని అంకితం చేసి బోధించడమే జీవితంగా నిలిచిన అరుదైన వ్యక్తి శ్రీరామకవచం వెంకటేశ్వర్లు అని తెలిపారు. శ్రీరామకవచం ఉత్తమ ఉపాధ్యాయుడే కాక కాళీయమర్దనం, నీలకంఠీయం, ఆత్మవేదన, శ్రీపదార్చన, లోకాలోకనం, సౌమనస్యం, శ్రీమట్టపల్లి లక్ష్మీనృసింహ స్తుతి లాంటి కావ్యాలను తెలుగు సమాజానికి అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు, ప్రముఖ విద్యావేత్త, కాంగ్రెస్ నాయకుడు పందిరినాగిరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తిసుబ్బారావు, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, పూర్వవిద్యార్థులు రాఘవరెడ్డి,కేవీఎల్.ప్రసాద్, పాల్గొన్నారు.



కబ్జాకోరల్లో చెరువుశిఖం భూమి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని దిర్శించర్ల గ్రామ ఊరచెరువు కబ్జా కోరల్లో చిక్కుకుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే గ్రామంలో అతిపెద్ద కమ్యూనిటీగా ఉన్న ముదిరాజ్‌లకు గ్రామ ఊర చెరువు పెద్దదిక్కుగా ఉండేది.కొన్నేండ్లుగా కొంతమంది కబ్జా కోరుల చేతుల్లో ఉందని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.సర్వేనెంబర్ 52లో ఉన్న చెరువు మొత్తం విస్తీర్ణం సుమారు 111.26 ఎకరాలు, కాగా సుమారు 60 ఎకరాల విస్తీర్ణం గల చెరువు శిఖం భూమి ఆక్రమణ గురిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఒకవేళ ఆక్రమణకు గురికాకుండా ఉంటే విస్తీర్ణం లో ఎక్కువగా ఉండి నీరు సమృద్ధిగా ఉండేదని, ప్రజా శ్రేయస్సుకోసం నీరు ఉండాలని, ఎవరైతే ఎలాగైతే అనుకుంటున్నారో కబ్జా గురైన మొత్తం చెరువు భూమి ఉండి ఉంటే నీరు ఎక్కువగా ఉండి గ్రామ ప్రజలు,రైతుల అవసరాలు తీర్చే విధంగా ఉండేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది.ఆక్రమణదారుల్లో కొంతమంది గ్రామ శ్రేయస్సు దృష్ట్యా ఆక్రమించినా భూమిని తిరిగి ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నట్టు వినికిడి.సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కబ్జాకు గురైన సంబంధిత చెరువు శిఖాన్ని కాపాడాలని గ్రామప్రజలు కోరుతున్నారు.



రేహాన్ మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రేహాన్ మృతి బాధాకరమని మాజీ మంత్రి,టీపీసీసీ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు షేక్ సైదులు కుమారుడు షేక్ రెహాన్ అనారోగ్యంతో శుక్రవారం మరణించగా మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పులవేణారెడ్డి, మండలఅధ్యక్షులు తూముల సురేష్‌రావు, శివనాయక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు అగ్గిపాలు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే పచ్చతోరణంగా నిలపాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలవుతోన్న ఈ కార్యక్రమ లక్ష్యం చేరేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారుతోంది.అధికారుల టార్గెట్ పూర్తి చేసుకోవడానికి గ్రామపంచాయతీ నిధుల నుండి ఇతర రాష్ట్రాల నుంచి మొక్కలు కొనుగోలు చేసి రోడ్డుకు ఇరువైపులా పెట్టినప్పటికీ మొక్కలకు రక్షణ కల్పించకపోవడంతో మొక్కలు దక్కకుండా పోతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రజాధనం బూడిద పాలవుతుందని ప్రజలు భావిస్తున్నారు.మండలపరిధిలోని ఆయా గ్రామాలలో హరితహారంలో నాటిన మొక్కలు వంగి కింద పడిపోయి ఉండషం, మొక్కలకు రక్షణగా జాలీలు, ముళ్ళకంప, ఏర్పాటు చేయకపోవడం మొక్కలకు నీరు పట్టకపోవడంతో మొక్కలు మొత్తం చనిపోయి కర్రలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. ప్రతిరోజు అధికారులు ప్రయాణించే దారిలో హరితహారం మొక్కలను చూసుకుంటూ వెళ్తున్నారు కానీ మొక్కలను మాత్రం పట్టించుకోకపోవడంతో అధికారుల పనితీరు, నిర్లక్ష్యం కనబడుతుంది.

హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి

మొక్కల సంరక్షణ బాధ్యతను అధికారులకు అప్పగించడంతో మొక్కల సంరక్షణ కోసం నీటి ట్యాంకర్లతో నీటిని మొక్కలకు అందిస్తూ మొక్కలను కాపాడుతూ వస్తుంది.కానీ మండల పరిధిలోని జానారెడ్డినగర్‌తండా నుండి లింగాల ఎక్స్‌రోడ్డు వరకు గల ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా నాటిన హరితహారం చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి.వివిధ గ్రామాల్లో గుర్తు తెలియని రైతులు వరి కొయ్య కాలుకు నిప్పు పెట్టడంతో ప్రమాదవశాత్తు ఆ మంటలు హరితహారం మొక్కలకు నిప్పు అంటుకొని పూర్తిగా కాలిపోయాయి.ఇలా రోడ్డుకు ఇరువైపులా పలుమార్లు జరిగిన అధికారుల పట్టింపులేదని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.హరితహారం మొక్కలు సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది.కనుక ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హరిత ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

స్వదేశీ తయారీకి రిజిస్ట్రేషన్ పొందిన బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్

నవతెలంగాణ - నల్లగొండ

భారతీయ వ్యవసాయ రసాయన పరిశ్రమలో ప్రధాన సంస్థలలో ఒకటైన బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమి టెడ్, సెక్షన్ 9 (3) ఎఫ్ఎస్ఐఎం కింద ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 10శాతం ప్లస్ డైఫెనోకోనజోల్ 12.5 శాతం ప్లస్ సల్ఫర్ 3శాతం ఎస్.సీ ఉత్పత్తి స్వదేశీ తయారీకి రిజిస్ట్రేషన్ పొందినట్లు శుక్రవారం ప్రకటించింది. ఈసందర్భంగా బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ ఎం.డి.విమల్ కుమార్ మాట్లాడుతూ... ఈ రిజిస్ట్రేషన్ కోసం తమ కంపెనీ చాలా ఎదురుచూసిందన్నారు. సంవత్సరాలుగా బీఏఎల్ ఒక రైతు- కేంద్రీకృత సంస్థగా పరిశ్రమలో తనకంటూ ఒక సముచిత స్థానాన్ని సృష్టించుకుందన్నారు. ఇది తమ పేటెంట్ ఉత్పత్తి అవుతుందని, ఎఫ్ పై 23లో వృద్ధికి కారణమైన తమ పేటెంట్ పొందిన విప్లవాత్మక కాంబినేషన్ రాస్పెన్తో సహా తమ ఇతర ప్రత్యేక కలయిక ఉత్పత్తుల మాదిరిగానే ఈ కొత్త పరిచయం కూడా భారతీయ వ్యవసాయ రంగంలో మార్పులను తెస్తుందన్నారు. పంట సంరక్షణలో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తాము విశ్వసిస్తున్నామన్నారు. ఈ ఉత్పత్తులన్నీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 30 శాతం వృద్ధి, 20శాతం ఈబీఐటీడీఏ మార్జిన్ లక్ష్యాన్ని కొనసాగించడంలో తమకు సహాయం చేస్తున్నాయన్నారు. అధిక ప్రయోజనాలను నిర్ధారించడానికి తాము ప్రతి సంవత్సరం ఈ ఉత్పత్తుల మార్కెట్ వాటాను పెంచుతూనే ఉంటామని విమల్ కుమార్ తెలిపారు.

ఓపెన్ స్కూల్ ఫలితాలలో ప్రతిభ కనబ రిచిన గరిడేపల్లి సెంటర్

నవతెలంగాణ-గరిడేపల్లి

ఇటీవల జరిగిన ఓపెన్‌స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో గరిడేపల్లి జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల సెంటర్ నుండి హాజరైన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల హెచ్ఎం పి.సత్యనారాయణరెడ్డి తెలిపారు.పదవ తరగతిలో నూటికి 100 శాతం, ఇంటర్మీడియట్లో అత్యధికంగా ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.పదవ తరగతిలో 32 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 32 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.ఇంటర్మీడియట్‌లో 48 మంది విద్యార్థులు హాజరు కాగా 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు.ఓపెన్ ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రథమస్థాయిలో ఉత్తీర్ణులైన మేకపోతుల తేజగౌడ్‌కు మార్కులపత్రాన్ని అందజేశారు.చదువుపై ఆసక్తి గల వారందరూ కూడా ఇంటి వద్ద ఉంటూ ఓపెన్‌స్కూల్ ద్వారా విద్యార్హతను పెంచుకోవాలని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్‌కు నివాళులు

నవ తెలంగాణ -ఆలేరు టౌన్



ఆలేరు ఎమ్మెల్యే అవినీతి అక్రమాల గురించి ఆరోపణలు చేస్తూ, వరుస కథనాలు ప్రసారం చేసిన జనం టీవీ శంకర్‌నుపోలీసులు గత నెల 18న అక్రమంగా కేసు పెట్టి నల్లగొండ జైలుకు రిమాండ్ చేశారు. 28 రోజుల అనంతరం గురువారం బెయిల్‌పై విడుదల సందర్భంగా పలువురు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ , సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్ , సీఐటీయూ నాయకులు మోరిగాడి రమేష్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు, ఘనగాని మల్లేష్ , కాంగ్రెస్ నాయకులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్, వడ్డేమాన్ విప్లవ్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, జర్నలిస్టు సంఘం నాయకులు ఎండి కుర్షిత్ పాషా, యేలుగల కుమారస్వామి, హనుమకొండ ఉపేంద్ర చారి , సీసా సాయిరాం, ఆరే భాను, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల బ్యాంకు చైర్మెన్‌గా ఎలిమినేటి మల్లారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



మండలంలోని చందుపట్ల గ్రామ పరిధిలో గల సింగిల్ విండో బ్యాంకు చైర్మెన్‌గా ఎలిమినేటి మల్లారెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించినట్లు బ్యాంకు సిఈఓ దంతూరి నరసింహ తెలిపారు. మందడి లక్ష్మీనరసింహారెడ్డి కి గతంలో హైకోర్టు ఇచ్చిన స్టే జూన్ 6వ తేదీన రద్దు చేసింది. రద్దు చేయబడిన లేఖ జిల్లా సహకార అధికారి (డిసిఓ) యాదాద్రి భువనగిరి జిల్లా లేఖ ద్వారా మళ్లీ ఈ నెల 15పంపిన ఆర్డర్ కాపీ లేఖ నెంబరు 554/2022 /వైబి - సి ప్రకారం ప్రస్తుత అధ్యక్షులు నిర్వర్తిస్తున్న బాధ్యతలు పూర్తిగా ఉపాధ్యక్షులై ఎలిమినేటి మల్లారెడ్డి అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బల్గూరి.మధు సూధన్ రెడ్డి, తోటకూరి శంకరయ్య , సుబ్బరు మహేష్, పల్లెర్ల స్వామి, చింతల వెంకట్ రెడ్డి , సంఘ సీఈవో దంతూరి నరసింహ , సిబ్బంది , ఆయా గ్రామాల రైతు సభ్యులు పాల్గొన్నారు.

మహితను సన్మానించిన ఎస్ఆంకేవీ బృందం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



తొలి ప్రయత్నంలోనే నీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి మెడిసిన్ లో సీటు సాధించిన శ్రీ రామకృష్ణ విద్యాలయం పాఠశాల విద్యార్థిని మొరిగాడి మహితను ఆ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు బండిరాజుల శంకర్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు.భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిగాడు మహేష్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గౌస్ నగర్‌లో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ -భువనగిరిరూరల్



మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో శ్రీ పంచతనయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ యూత్ మాజీ అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ గౌస్ నగర్ గ్రామంలో ప్రతి మాస శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో 15 సంవత్సరాలుగా మాలధారణ కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత నల్లమాసు (రుక్కి) హైమ కృష్ణ గౌడ్ కు శాలువాతో సన్మానం చేశారు. నల్ల మాస హైమకృష్ణ గౌడ్ పెద్ద మనసుతో అన్నదానం చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శివ స్వాముల బృందం సభ్యులు పాశం రామిరెడ్డి, భూష బోయిన నరసింహ యాదవ్, నల్ల మాస బాలరాజు గౌడ్, రాగిరి బాలరాజు గౌడ్, చీరిక సుదర్శన్ రెడ్డి, రుక్కి ఉపేందర్ గౌడ్, బాలుగురి మధుకర్ రెడ్డి, గడసందుల వెంకటేష్, గుండు ఉపేందర్ రెడ్డి, గడసందుల సత్తయ్య, పాక శంకర్, పాక శ్రీకాంత్, కుటుంబ సభ్యులు మధు, అశోక్ ,మహిళ సభ్యులు పాల్గొన్నారు.

డీజీ బ్యాటన్ పొందిన ఎన్‌సీసీ అధికారి వెంకటేశ్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఎన్‌సీసీ ప్రతిష్టాత్మకమైన డీజీ బ్యాటన్‌ని ఆలేరు ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్‌కుపదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ అజయనంద ఖండూరి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు కష్టపడి పనిచేసి అవార్డులు పొందాలన్నారు. కల్నల్ అజయనంద ఖండూరితో పాటు ఆడమ్ ఆఫీసర్ మహేష్ జగతప్, సుబేదార్ మేజర్ సుహాస్ కదం, అధికారులు గౌస్, నారాయణ రెడ్డి, విజయ్, ఉమేశ్ పాస్త్రా, సంతోష్ గౌడ, కుమార స్వామి వరుసగా అవార్డులు పొందటం పట్ల బెటాలియాన్ ఎన్‌సీసీ అధికారులు కెప్టెన్ సతీష్, లెఫ్ట్ నెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి, మహేష్ రాధాకృష్ణ, రాజయ్య ప్రవీణ్ కుమార్ తదితరులు అభినందించారు. డీజీ బ్యాటన్ పొందటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. నారాయణ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ సీస గోవర్ధన్ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.


ధాన్యం డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి

నవతెలంగాణ -రామన్నపేట

రైతుల నుండి మండలంలోని వివిధ గ్రామాల ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బోయిని ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యతళారులకు కమిషన్ ఏజెంట్లకు తొందరపడి ధాన్యాన్ని అద్దెకి పావుసిరిగా అమ్ముకోవద్దని ప్రభుత్వం కొనుగోలు చేసే ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని ప్రచారం చేస్తున్న మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు రైతులకు ఇవ్వడం లేదని విమర్శించారు. వానా కాలం సీజన్ ప్రారంభమైందని ఈ సీజన్ పెట్టుబడులకు డబ్బులు లేక రైతులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం నాయకులు కందుల హనుమంతు, పులి బిక్షం, వెంకన్న, మల్లేశం, వెంకట్ రెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిపై ఐటీ దాడులను ఖండిస్తూ నిరసన

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపులు చర్యలో భాగంగా ఐటీ దాడులు నిర్వహించడాన్ని బీఆర్ఎస్ భువనగిరి నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఎమ్మెల్యే పై ఐటీ దాడులను నిరసిస్తూ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి తన తప్పులను కప్పిపుచ్చుకుంటూ రాజకీయ కక్షలో భాగంగా తెలంగాణలో బీఆర్ఎస్ నాయకుల పై ఐటీ దాడులు నిర్వహిస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటికి వస్తారని తెలిపారు. ప్రజలు సరైన సమయంలో బీజేపీకి బుద్ధి చెప్తారన్నారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ. రాజేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, పట్టణ మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, కౌన్సిలర్లు మహిళా నాయకులు పాల్గొన్నారు.

వెంకట్ రమణ గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ -ఆలేరురూరల్



మండలంలోని శారాజిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ,ఎన్ఆర్ఐ అమెరికా శాఖ యువ నాయకులు దూడల వెంకటరమణ గౌడ్‌ను శుక్రవారం రాష్ట్ర హోం మినిస్టర్ మహమ్మద్ అలీ తన చాంబర్‌కి పిలుపించుకున్నారు. ఆయన పార్టీకి చేస్తున్న కార్యక్రమాలను గుర్తు ఉంచుకొని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు యాదవ్. గంగపుత్ర సాయిరాం పాల్గొన్నారు.

రామన్నపేట తహసిల్దార్‌గా అశోక్ రెడ్డి

నవతెలంగాణ- రామన్నపేట



బీబీనగర్ మండల తహసీల్దార్ గా పనిచేస్తూ బదిలీపై రామన్నపేట తహశీల్దార్‌గా వచ్చిన వై అశోక్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న పలు సమస్యలను, రైతులు ఎదుర్కొంటున్న ధరణి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డిప్యూటీ తహశీల్దార్ శివ గణేష్, ఆర్ ఐ నాగేష్, సీనియర్ సహాయకులు గాలయ్య, ఆజం ఖాన్ తదితరులు ఆయనకి సందర్భంగా స్వాగతం పలికారు.

మున్సిపాలిటీల్లో అభివృద్ధి



భువనగిరి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్రంలో ప్రత్యేకంగా మున్సిపల్ చట్టం అమలు చేయడం వల్ల మున్సిపాలిటీలలో వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, మున్సిపాలిటీలు బలోపేతమవుతున్నాయని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాలులో పట్టణ ప్రగతి దినోత్సం నిర్వహించారు. ఉదయం స్థానిక జీనియస్ స్కూల్ యందు మానవహారం నిర్వహించి, జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం బతుకమ్మలు, బోనాలతో ర్యాలీగా బయల్దేరి వైఎస్ఆర్. గార్డెన్ చేరుకుంది. మెప్మా మహిళా సంఘాల సభ్యులు, మున్సిపాలిటీ సిబ్బంది కలిసి నిర్వహించిన బతుకమ్మ ఆట పాటలలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో రాత్రి అనక పగలనక పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తున్న పారిశుద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తూ అభినందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గతంలో ఉన్న 67



భూదాన్‌పోచంపల్లి

మున్సిపాలిటీలను 142 మున్సిపాలిటీలకు పెంచిందని, 6 మున్సిపల్ కార్పొరేషన్ల నుండి 13 మున్సిపల్ కార్పొరేషన్లను పెంచిందని, మూడేండ్ల నుండి పట్టణ ప్రగతి కింద ప్రతి నెలా మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేస్తూ మౌలిక వసతుల పెరుగుదల, మెరుగైన పారిశుధ్యం, పచ్చదనం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలోని 6 మున్సిపాలిటీలలో టియుఎఫ్ఐడిసి కింద 151 కోట్లు, పట్టణ ప్రగతి కింద 48 కోట్లు మంజూరైనట్టు చెప్పారు. స్థానిక సంస్థల



మోత్కూరు

అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమాల నిర్వహణతో భువనగిరి మున్సిపాలిటీలో 30 పల్లెప్రకృతి వనాలు, ఒక బృహత్ పల్లె ప్రకృతి వనం, మూడు నర్సరీలు, 6 పబ్లిక్ పార్కులు, 18 కిలో మీటర్ల అవెన్యూ ప్లాంటేషన్, రిపోర్స్ పార్కు నిర్మాణం చేసినట్టు, తదితర అభివృద్ధి పనులపై వివరించారు. అనంతరం పారిశుధ్య పీపీ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో మెప్మా మహిళా సంఘాలకు రుణాల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, కౌన్సిలర్లు దికాడి భగత్, జిట్టా వేణుగోపాల్ రెడ్డి , మహమ్మద్ ఖాజా అజిముద్దీన్, జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి
రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

ఆలేరుటౌన్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మరింత కృషి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ,దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్తు, సాగు, తాగునీరు, విద్యావైద్యం ,ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు, సుస్థిరత సాధించేందుకు ప్రభుత్వం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఆయా శాఖల స్థితిగతులను పరిశీలిస్తూ, సమీక్షిస్తూ ఎనలేని కృషి చేస్తుందన్నారు. పురపాలక సంఘాల ఏర్పాటు తర్వాత, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత కృషి చేస్తున్నదన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు చెక్కులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ శంకరయ్య , వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్లు, మున్సిపాల్ కమిషనర్ చక్రపాణి ,సిబ్బంది , కార్మికులు ,తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో రంగోలి నిర్వహించారు. అనంతరం తెలంగాణ మ్యాప్ ప్రకారం మానవ హారం ఏర్పాటు చేసి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జె వి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్టణ ప్రగతికి సంబంధించి 2014 నుండి 2023 వరకు పట్టణంలో సాధించిన అభివృద్ధిపై ప్రగతి నివేదిక బ్రోచర్ ను ఆవిష్కరించారు. అలాగే మున్సిపాలిటి నందు విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందికి పీపీఈ కిట్లు అందజేశారు. స్వయం సహకార సంఘాలకు మంజూరు చేసిన రూ.2 కోట్ల 05 లక్షల చెక్కుని మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన మున్సిపల్ అధికారులకు, కార్యాలయ సిబ్బందికి, పారిశుధ్య సిబ్బందికి, మెప్మా సభ్యులకి, స్వయం సహకార సంఘ సభ్యులకి ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. నర్సింహా రెడ్డి , వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, మోటే రజిత, కుడికాల అఖిల, దేవరాయ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహా, నుస్రత్ సుల్తానా, మేనేజర్ శ్రీనివాస స్వామి, ఏఈ. శ్రీ రాములు, ప్రభుత్వ వైద్యాధికారి యాదగిరి,ఏపీజీవీబీ రీజనల్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సీనియర్ మేనేజర్ నాగ మల్లేష్, బ్యాంకు మేనేజర్ కిరణ్ సింహం, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ నీహారిక, కెనరా బ్యాంకు మేనేజర్ రాఘవేంద్ర, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

యాదగిరిగుట్ట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని యాదగిరి గుట్ట మున్సిపాలిటీలో శుక్రవారం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలో జాతీయ జెండాతో



ఆలేరుటౌన్

భారీ ర్యాలీ చేపట్టారు.అంతకుముందు విద్యార్థులకు ముగ్గుల పోటీలు ,పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు ,మహిళా సంఘాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ ఎరుకల సుధా హెమెందర్ గౌడ్ మాట్లడుతూ పట్టణం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముందుకెళ్తున్నామన్నారు.ఇప్పటికే భారీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.ఈ సమావేశంలో జెడ్పిటిసి తోటకూర అనురాధ,వైస్ చైర్మెన్ మేడమైన కాటంరాజు ,కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ ,తాళ్లపల్లి నాగరాజు ,బూడిద సురేందర్ ,గౌలికర్ అరుణ ,సీసా విజయలక్ష్మి ,బబ్బురి మౌనిక ,ఆవుల మమత, కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,సయ్యద్ బాబా ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట

మోత్కూరు : పట్టణాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని, మోత్కూర్ మున్సిపాలిటీ కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. తొలుత మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మ్యాప్ ఆకారంలో మానవహారం ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ సావిత్రీ మేఘారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు, సమభావన సంఘాలకు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులకు వివిధ విభాగాల్లో పని చేసినందుకు గాను ప్రశంసా పత్రాలను అందించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యాదయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్, కౌన్సిలర్లు కారుపోతుల శిరీష శ్రీనివాస్, లెంకల సుజాత వేణు, ఎర్రవెల్లి మల్లమ్మయాదయ్య, మలిపెద్ది రజిత రాంరెడ్డి, వనం స్వామి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, గుర్రం కవితలక్ష్మీ నర్సింహ్మారెడ్డి, కూరెల్ల కుమార స్వామి, కోఆప్షన్ సభ్యులు పోలినేని ఆనందమ్మస్వామిరాయుడు, షాహిన్ సుల్తానా, గనగాని నర్సింహ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి

నవతెలంగాణ -బీబీనగర్



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికల వివరాలను ఎప్పటికప్పుడు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా విద్యాధికారి కె.నారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని గూడూరు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను ఆకాస్మికంగా తనిఖీ చేసినారు, సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల చేరికలు వివరాలను ఆన్‌లైన్లఓ నమోదు చేయనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్యకు షోకాజు నోటీసును జారిచేశారు , ఈ నెల 20న విద్యాదినోత్సవం ను పాఠశాలలో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరుట్ల కమలాదేవి రామచంద్ర రెడ్డి విగ్రహావిష్కరణకు భూమి పూజ

నవతెలంగాణ- ఆలేరురూరల్



తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటానికి నాయకత్వం వహించిన పోరాట యోధులు కొలనుపాక గ్రామ వాస్తవ్యులు ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి విగ్రహావిష్కరణకు ఆరుట్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ ఆరుట్ల సుశీల దేవి శుక్రవారం కొలనుపాక గ్రామంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో వారి విగ్రహాలు పెట్టడం సంతోషకరమన్నారు. అందుకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ. ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజయ్య, వార్డు సభ్యులు జంగా పర్షి, గుర్రాల బాలరాజు,తోడేటి నరేందర్,అమృతం బలరాజు, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, నాయకులు చాడ రాజు, రాజబోయిన కొండల్, గుర్రాల బాలకృష్ణ, మిట్టపల్లి వీరస్వామి , ఫౌండేషన్ సభ్యులు శ్రీధర్ ,సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

- డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు వి.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట

డిగ్రీ విద్య కోసం విద్యార్థులు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు వి.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం కళాశాల అధ్యాపకులతో కలిసి ప్రధానాచార్యులు రామన్నపేట, వలిగొండ పట్టణాల్లో కళాశాల సిబ్బందితో కలసి ప్రవేశాల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో డిగ్రీ విద్య చాలా కీలకమైందని, డిగ్రీ లో చేరేటప్పుడు కళాశాలలోని మౌలిక వసతులు, పని విధానాన్ని గురించి తల్లిదండ్రులు తప్పని సరిగా తెలుసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రచారానికి అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట కార్పొరేట్ హంగులతో ఉత్తమ విద్యనందిస్తుందని విద్యార్థులందరూ దోస్త్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య, ఏఓ మంజర్ జాఫ్రి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.యాదగిరి, దోస్త్ కోఆర్డినేటర్ కిషన్ పాల్గొన్నారు.

స్కాంలకు,అవినీతికి మారుపేరు కాంగ్రెస్

- గోదావరి జలాల రాకతో రైతుల కళ్లలో ఆనందం
- సమభావన సంఘాలకు రూ.20 లక్షల రుణాలిస్తాం
- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-గుండాల



స్కాంలకు,అవినీతికి మారుపేరు కాంగ్రెస్ అని,కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని దేవరకొండ సింగిల్ విండో బ్యాంకులో రూ.30 కోట్ల స్కాం జరిగితే కనీసం పాలకవర్గాన్ని కూడారద్దు చేయలేదని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం గుండాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవరకొండ బ్యాంక్ స్కాంలో రకరకాల పేర్లతో అవినీతికి పాల్పడి స్కాం చేస్తే అప్పటి నాయకులు కనీసం స్పందించలేదని,కానీ సీఎం కేసీఆర్ వచ్చిన వెంటనే పాలకవర్గాన్ని రద్దు చేయడంతో పాటు అవినీతికి పాల్పడిన సొమ్మును రికవరీ చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో పాదయాత్రచేస్తున్న భట్టి విక్రమార్క ఏవో విమర్శలు చేస్తున్నారని,ఆనాడు కాంగ్రెస్ ఏ నుంచి జడ్ వరకు ఎన్నో స్కాంలు చేసిందని,డిప్యూటీ స్పీకర్ గా ఉన్న భట్టి ఏ అవినీతి,అక్రమాలపై విచారణకు ఆదేశించారని ప్రశ్నించారు.స్కాంలు, అవినీతికి అడ్రస్ గా ఉన్న కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడంహాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి కృషితోనే ఉమ్మడి జిల్లాకు కాళేశ్వరం జలాలువస్తున్నాయని, సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడతో పాటు కరువు ప్రాంతమైన ఆలేరుకు కూడా గోదావరిజలాలు వస్తున్నాయని, సీఎం కేసీఆర్ ఆదేశాలతో 24 గంటల విద్యుత్ సరఫరాలో మంత్రి జగదీష్ రెడ్డి కృషికూడా ఉందని,మంత్రిని,జిల్లా ప్రజాప్రతినిధులను విమర్శించే అర్హత భట్టి విక్రమార్కకు లేదన్నారు.కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన లోఓల్టేజ్ కరెంట్ తో ఫ్యాన్లు,బల్బులు వెలగపోయేదని,బావుల వద్ద స్టార్టర్లు,మోటార్లు కాలిపోయేవని,నేడు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నామని,ప్రజలు కూడా ఎవరి పాలన ఏమిటో గమనిస్తున్నారన్నారు.గుత్తా సుఖేందర్ రెడ్డికి సాగునీరు,సాగుపై ఎంతో అవగాహన ఉందని,ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. రుణమాఫీ కూడా విడతలవారీగా సీఎం కేసీఆర్ పూర్తి చేస్తారన్నారు. కిసాన్ సర్కార్ రావాలని మహారాష్ట్ర ప్రజలు పల్లకి మోస్తూ సీఎం కేసీఆర్ కు జేజేలు పలుకుతున్నారని,మహారాష్ట్రలో జరిగిన కేసీఆర్ సభకు ప్రజలు భారీగా తరలిరావడమే అందుకునిదర్శనమన్నారు. దేశంలో రైతు నాయకత్వం లేదని,దాని కోసమే కేసీఆర్ ముందడుగు వేశారన్నారు.ఉమ్మడి జిల్లాలో 108 సహకార సంఘాలు ఉండగా ఈ దఫా ఉమ్మడి జిల్లా రైతులకు మొదటి విడతగా రుణాలు ఇవ్వడం కోసం 50 కోట్ల రూపాయలు మంజూరు చేశామని,గుండాల సొసైటీకి కూడా రూ.25 లక్షలు వస్తాయని,కొత్త వారికి రుణాలు ఇవ్వడానికి ఆ నిధులను ఉపయోగించాలని సూచించారు. సమభావన సంఘాలకు అధిక మొత్తంలో రుణాలు ఇవ్వాలని నిర్ణయించామని,ఉమ్మడి జిల్లాలో తమ బ్రాంచుల ద్వారా రూ.300 కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించామని,ఒక్కో సంఘానికి రూ.20 లక్షల చొప్పున రుణాలు ఇస్తామని,జిల్లాలోని సమభావన సంఘాలు తమ బ్రాంచులను సంప్రదించినట్టయితే తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ తాండ్ర అమరావతి,వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి,జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఖలీల్,మార్కెట్ వైస్ చైర్మెన్మూగల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్,మాజీ జెడ్పీటీసీలు గడ్డమీది పాండరి గౌడ్,మందడి రామకృష్ణారెడ్డి నాయకులు కోలుకొండ రాములు,గిరికత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో పురమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల పేద పిల్లలకు సంవత్సరానికి సరిపడా నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్స్,జామెట్రీ బాక్స్ , బ్యాగ్ మొదలైన వస్తువులు కాంగ్రెస్ మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లవేళల పురమి ఫౌండేషన్ కి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి ముద్దసాని జయసింహారెడ్డి ,మొగిలి పాక గోపాల్ ,మొగిలిపాక రమేష్ పబ్బు ఎల్లయ్య, సురేష్, వల్లెర్ల రాములు, మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పట్టణప్రగతి లాంటి పథకాలు దేశంలో ఎక్కడా లేవు

• ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ ప్రగతి ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడా లేవు అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా భారీగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో ఇప్పటి వరకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలో కోట్లతో పెద్ద చెరువు సుందరికరణ, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, పబ్లిక్ టాయిలెట్లు, మెగా పార్కులు, ఓపెన్ జిమ్‌లు, సెంట్రల్ లైటింగ్ తదితర నిర్మాణాలను చేపట్టినట్లు వివరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో కోదాడ అభివృద్ధికి మరిన్ని ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందు వరుసలో నిలపడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వారందరినీ ఘనంగా సాల్వతో సత్కరించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతిని కాపాడండి

నవతెలంగాణ-తుంగతుర్తి



అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని కాపాడాలని,గిరిజనుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మండలపరిధిలోని రావులపల్లి ఎక్స్‌రోడ్ తండా సర్పంచ్ గుగులోత్ వెంకన్న అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జరిగే గిరిజన ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ మేరకు దేశం గర్వించేలా 10 ఏండ్లకు చేరుకున్న తెలంగాణ ప్రగతిప్రస్థానాన్ని,తెలంగాణ ఘనకీర్తిని చాటి చెప్పేలా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో నిర్వహిస్తామన్నారు.తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన మహానీయుడు కేసీఆర్ అన్నారు.గత పాలకులు తండాలను పట్టించుకున్న పాపానపోలేదని తెలిపారు.నేడు తండాలలో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు.గిరిజనుల రిజర్వేషన్ల పెంపు కోసం కేసీఆర్ మాత్రమే కృషి చేశారన్నారు.గిరిజనుల అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలను వివరించారు.ఈనెల చివరివారంలో సీఎం కేసీఆర్ గిరిజనులకు పోడుపట్టాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి కావాలన్నా, గిరిజనులు ఉన్నత స్థానాలలో ఉండాలన్నా? వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని గెలిపించాలని సూచించారు.బీఆర్ఎస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని తెలిపారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నాగారం: మండలపరిధిలోని ఈటూర్ గ్రామనికి చెందిన కన్నీబోయిన రాములు ఎద్దు తన వ్యవసాయ క్షేత్రంలో రోజువారీగా మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఎద్దు మృతి చెందింది.ఈ సందర్భంగా రావుల మల్లయ్య మాట్లాడుతూ సుమారు రూ.70 వేల నష్టం వాటిల్లిందని వాపోయాడు.తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

వైభవంగా 16 రోజుల పూజలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దుపహాడ్ గ్రామములో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర, దుర్గా, మహేశ్వర ఆలయములో విగ్రహాలు ప్రతిష్టించి 16 రోజుల గడిచిన సందర్భంగా శుక్రవారం వేద పండితులచే వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తుల విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణకర్త, సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, భజన బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-మద్దిరాల




పురుగుల మందు తాగి వివాహిత మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుంటపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై నర్సింగవెంకన్నగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కుంటపల్లి గ్రామానికి చెందిన కోడి అశోక్‌కు ఏడేండ్ల కింద మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన రమ్య శ్రీ కి ప్రేమ వివాహమైంది. కుటుంబకలహాలతో మనస్థాపం చెంది రమ్యశ్రీ బుధవారం పురుగుల మందు తాగగా మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట కమల్ ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందు ఆస్పత్రిలో శుక్రవారం మృతి చెందింది.మృతురాలికి కుమారుడు ఉన్నాడు. మృతురాలి తమ్ముడు చెల్లగోల రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీ సిబ్బందిపై ఆగ్రహం

నవతెలంగాణ-దేవరకొండ

అంగన్‌వాడీ సిబ్బంది పనితీరు బాగాలేదని, మార్చుకోవాలని గత సర్వసభ్య సమావేశంలో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారిలో మార్పు లేదని, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు మాట్లాడారు. గ్రామస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని, ప్రతి సమావేశంలో సభ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని సభ్యులు ఆరోపించారు. గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు స్పందించాలని ఎంపీపీ సూచించారు.



అధికారులు ,ప్రజా ప్రతినిధులు సమన్వయతో పని చేయాలన్నారు. విద్యుత్‌శాఖ సమస్యలపై ప్రతి సమావేశంలో సమావేశం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ అధికారులు చలనం లేదని సర్పంచుల ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సమావేశం నాటికి అధికారులలో మార్పు రావాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శర్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బొలోరో వాహనం ఢీకొని ఒకరు మృతి

మరొకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

బొలెరో వాహనం , మోటార్ సైకిల్ ని ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం ఆలేరు పట్టణంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర చోటుచేసుకుంది. పోలీసులు , స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానంలోని సెప్టిక్ ట్యాంక్ నడిపే డ్రైవర్ క్రాంతి నగర్ కు చెందిన రాంబాబు, మంతపురి రోడ్డు, వడ్డెర బస్తి వద్ద వద్ద ఉండే సమ్మయ్యలు పట్టణం నుండి సాయిబాబా దేవాలయం వైపుగా టీఎస్, 02 ఈ ఎల్ 4709 నంబరు గల మోటార్ సైకిల్ పై వెళ్తుండగా , అతివేగంతో హైదరాబాద్ వైపు నుండి ఆలేరు వైపు వస్తున్న టీఎస్ 08 యూకే 0922 బొలెరో మ్యాక్స్ వాహనం పెట్రోల్ బంకు వద్దకు రాగానే సడన్గా బంకు వైపే వెళ్లే క్రమంలో ఢీ కొట్టడంతో మోటార్ సైకిల్ పై నుండి 20 మీటర్ల దూరంలో ఇరువురు పడడంతో వనం రాంబాబు(26)అక్కడికక్కడే మృతి చెందాడు. దాసరి సమ్మయ్యకు తీవ్ర గాయాలు కాగా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ,మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదనికి కారణమైన బొలెరో వాహనం డ్రైవర్ ప్రేమ్ సందీప్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుడు తండ్రి వనం పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట శ్రీనివాస్ తెలిపారు.



నెల్లికల్ లిఫ్ట్ పంప్ హౌస్ రాఫ్ట్ కాంక్రీట్ వర్క్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నెల్లికల్ లిఫ్ట్ పంప్ హౌస్ రాఫ్ట్ కాంక్రీట్ వర్క్ నిర్మాణ పనులను శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గిరిజనుల చిరకాల స్వప్నం నెల్లికల్ లిఫ్ట్ పనులను పూర్తి చేసి గిరిజనులకు సాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్రెడ్డి, జడ్పిటిసి అబ్బిడి కృష్ణా రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గజ్జల లింగారెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్, క్వాలిటీ డీఈ ఆంజనేయులు,డి.ఈ సీతారాములు, మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, జటావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్ జన్మదినవేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి

బీఆర్ఎస్ జిల్లా నాయకులు అండేకార్ వెంకటేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడకల్లో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటేశ్‌ను శాలువా సన్మానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుర్మెడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు చాంద్ పాషా, సింగిల్ విండో డైరెక్టర్ అండేకర్‌అశోక్, వికలాంగుల జిల్లా చైర్మెన్ నరసింహగౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు గోరేటి మహేష్ పాల్గొన్నారు.

తమ్మారం గ్రామంలో కార్డన్‌సెర్చ్

నవతెలంగాణ-చింతలపాలెం

ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ పర్యవేక్షణలో శుక్రవారం మండలపరిధిలోని తమ్మవరం గ్రామంలో ఎస్సై కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 ద్విచక్ర వాహనాలు, 2 ట్రాక్టర్లు సరైన పత్రాలు కలిగి లేనందున వాటిని సీజ్ చేశామన్నారు.అదేవిధంగా గ్రామంలో గ్రూపు తగాదాలు పెట్టుకోకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా, గ్రామంలో చట్ట వ్యతిరేక సమస్యలు ఉత్పన్నం కాకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు.గ్రామస్తులకు సైబర్ నేరాలు, వాహనాలను నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డయల్-100లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇద్దరు సీఐలు, ఏడుగురు ఎస్సైలు,44 మంది పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



పాపయ్య అంత్యక్రియలకు కల్లూరి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చెవుల పాపయ్య గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి నివాళులర్పించి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు ఎదునూరి భాస్కర్ ,గంధ మల్ల రవి ,కుల పెద్దలు గడ్డం నాగరాజు ,బల్లెపు సంతు, శ్రీకాంత్ ,మేకల చంద్రశేఖర్ ,కొంగరి వెంకటేష్ ,పరిష బంగారయ్య ,మేకల సురేష్ ,నాగరాజు, సమ్మయ్య, రాజలింగం ,బాలరాజు పార్టీ నాయకులు చాడ సురేందర్ రెడ్డి ,రాజు ,వేణు, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుపరచాలి

భువనగిరి:పండించిన అన్ని రకాల పంటలకు సరైన మద్దతు ధర నిర్ణయించే దానికోసం స్వామినాథన్ సిఫారసులు అమలు పరచాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పైళ్ల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. ఆ సంఘం విస్తృత కౌన్సిల్ సమావేశం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జక్కా దయాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాటికి రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ధరలు నిర్ణయించి అమ్ముకునే అవకాశం ఈనాటికీ లేదని ఈ రకంగా మధ్య దళారీలు రైతుల బలహీనతలు గుర్తించి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని గత నెల రోజుల క్రితం భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారం గౌరవ ముఖ్యమంత్రి ఖమ్మంలో ప్రకటించిన హామీ ఇప్పటివరకు అమలు జరగలేదని నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పైసా కూడా ఇవ్వలేదన్నారు.ఈ సమావేశంలో సీపీఐజిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ రైతు సంఘం నాయకులు పల్లె మల్లారెడ్డి నల్లబెల్లి ముత్యాలు ఉప్పుల కొమరయ్య సోమన ఐలయ్య సంఘం గణేష్ ముదిగొండ రాములు పుట్ట రమేష్ ముదిగొండ వెన్నెల పాల్గొన్నారు.

మట్టితో గుంతలు పూడ్చిన స్థానికుడు




ఆలేరుటౌన్ : పట్టణంలోని బహుదూర్‌పేట 6వ వార్డు వద్ద రోడ్డుపై గుంతలు ఉన్న కారణంగా,వాహనదారుల, ప్రయాణికుల ఇబ్బందులను గమనించిన బహదూర్ పేట బీఆర్ఎస్ నాయకుడు దొంతుల సరేష్, ప్రజల రాకపోకలకి ఇబ్బందిగా ఉండడంతో తన సొంత ఖర్చులతో తానే స్వయగా మట్టి తో గుంతలను పూడ్చారు. సరేష్ కి పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.

సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విశ్వవిద్యాలయంలో పార్ట్ టైం అధ్యాపకులుగా చాలా కాలంగా సేవలందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి తోడ్పడుతూ పార్ట్ టైం అధ్యాపకులుగా సేవలను గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అన్ని అర్హతలు కలిగి ఉండి, సరైన పద్ధతిలో ఎంపిక చేసిన తమను, యూజీసీ నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేయడం ధర్మమని ఉప కులపతికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ షరీఫ్ శ్రీనివాస్, డాక్టర్ అనిత కుమారి, డాక్టర్ సత్య నారాయణరెడ్డి, డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.



కష్టానికి దక్కిన ఫలితం

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ప్రజల అవసరాల కోసం శ్రీ సాయితేజ వాటర్ ఫిల్టర్‌ను గుండెబోయిన మల్లయ్య జ్ఞాపకార్థంగా కేవలం 5రూపాయలకే 20 లీటర్ల ఫిల్టర్ వాటర్ మిషన్‌ను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టినందుకు ఫిల్టర్ యాజమాన్యంను మాజీ సర్పంచ్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు, మల్లెబోయిన సత్తయ్య, ధనమ్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ బాలు నాయక్, సెక్టోరల్ అధికారులు రామచంద్రయ్య, వీరయ్య సూచించారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మెళ్ళ కుంట తండా, చలకుర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చలకుర్తి, ఎనిమిది గూడెం, పొట్టివానీతండా, రామన్నగూడెం, కొత్తగూడెం సందర్శించి విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ నోట్ బుక్స్‌లు ఈ నెల 20వ తేదీన విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అందించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్, జార్జ్, లక్ష్మీప్రభ, రూపా రెడ్డి, దేవేందర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

25న ఐఎన్‌టీయూసీ సదస్సు

నవతెలంగాణ-చండూర్

ఈనెల 20న చౌటుప్పల్ పట్టణ కేంద్రం, రాజీవ్ స్మారక కేంద్రం లో మునుగోడు నియోజకవర్గ స్థాయి ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం, కార్మిక సదస్సును విజయం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 9 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ, కేసీఆర్ పాలనలో ప్రభుత్వాస్తులు అమ్మి వేశారని ఆరోపించారు. దేశంలో కార్పొరేట్ శక్తులు రాజకీయాలు చేస్తూ ప్రభుత్వాలను శాసిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ గద్దెకడం ఖాయం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, ఓబీసీ జిల్లా చైర్మెన్ జిల్లపల్లి పరమేష్, బుర్కల బిక్షం, నియోజకవర్గ అధ్యక్షులు బడే సాబ్, సంగం మండల అధ్యక్షులు ఎండి.రఫీ,అశోక్ యాదవ్, జి. మల్లేష్, ముంచుకుండా సంజయ్, గుండా శ్రీనివాస్, పన్నాల లింగయ్య, నేర్ల కంటి రవికుమార్, గండూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

హాని సేవా సంస్థ ఆధ్వర్యంలో పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

హాని సేవ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రాయినిపాలెం గ్రామంలో స్కూల్ పిల్లలకు బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ 23 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. డైరెక్టర్ చిట్యాల సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హాని సేవ సంస్థ చైర్మెన్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ పేద పిల్లలకు, పేద కుటుంబాలకు, అనాదాలకు సంస్థ ఎప్పుడు తోడుగా ఉంటుంన్నారు. పేదలకు సేవ కార్యక్రమాలు చేయటమే హాని సేవ సంస్థ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ సంస్థ వైస్ ప్రెసిడెంట్ కృపారాణి, జాయిసి ప్రసాద్, ప్రోగ్రాం డైరెక్టర్స్ రేవూరి జ్యోతి, షేక్ మెహర్, స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్

- 42 వాహనాలు సీజ్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎస్పీ ఉత్తర్వుల మేరకు విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పైలాన్ కాలనీలో గురువారం రాత్రి పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో భాగంగా నాగార్జునసాగర్ సర్కిల్ పోలీస్ ఫోర్స్ మొత్తం ఈ కార్డెన్ సెర్చ్‌లో సాగర్ సర్కిల్ పరిధిలోని సిఐ, ముగ్గురు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది దాదాపు 40 మంది వరకు ఈ ఆపరేషన్లో పాల్గొన్నారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 42 వాహనాలు సీజ్ చేశారు. అందులో ద్విచక్ర వాహనాలు 38, నాలుగు ఆటోలను సీజ్ చేసినట్టు తెలిపారు. ఇవన్నీ కూడా సరైన పత్రాలు లేని వాహనాలుగా గుర్తించినట్టు తెలిపారు. వీటన్నిటిని కూడా విచారణ జరిపి వాటి సరైన పత్రాలు చూపించిన తర్వాత సంబంధించిన ఒరిజినల్ ఓనర్‌కి అందజేస్తామని పేర్కొన్నారు.

'ఉపా'ను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రొఫెసర్ హరగోపాల్, ప్రజా సంఘాల సామాజిక ఉద్యమకారులపై చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిరోధక చట్టం (ఉపా) కింద కేసు నమోదు చేయడాని ఖండిస్తూ కేసును ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక త్యాగాలు, పోరాటాలు, బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో ప్రజాస్వామిక వాదుల మీద మేధావుల మీద అక్రమ కేసులు పెట్టడం దారుణమని తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి తీరులోనే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా అణిచివేత ధరణిలో భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తే తెలంగాణ ప్రజలు సహించరని, కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని, ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం చెప్తూ మరొకపక్క ఈ రకమైన కేసులను పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

కష్టానికి దక్కిన ఫలితం

- ఉత్తమ అవార్డు అందుకున్న బొల్లెపల్లి సైదులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



19 సంవత్సరాలు పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ వారి మన్ననలు పొందుతున్నాడు బొల్లేపల్లి సైదులు. వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన బొల్లేపల్లి సైదులు ప్రతిరోజు ఉదయం గ్రామం నుంచి మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని వాటర్ సప్లై డిపార్ట్మెంట్‌లో తన విధులు నిర్వర్తిస్తుంటాడు. గత 19 సంవత్సరాలుగా వాటర్ సప్లై డిపార్ట్మెంట్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ ఇటు అధికారుల, వార్డు ప్రజాప్రతినిధుల, ప్రజల మన్నలనను పొందుతున్నాడు. వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ డీఈ సాయి లక్ష్మి ఆదేశాల మేరకు పట్టణంలోని ఆయనకు కేటాయించిన వార్డులో నీటి సమస్య ఏర్పడిన వెంటనే అక్కడికి చేరుకొని త్వరితగతిన సమస్యను పరిష్కరించి ప్రజలకు సత్వరమే నీరు అందించి వారి ఇబ్బందులు తొలగిస్తుంటాడు. ఆయా వార్డుల్లో నీటి పైపులు పగిలినా, మరమ్మతులకు గురైన వెంటనే బాగు చేసి ఇంటింటికి నీటి సప్లై చేస్తుంటాడు. వేసవిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను నిత్యం సైదులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నీటి సమస్య ఏర్పడకుండా చూస్తుంటాడు. సైదులు సేవలను గుర్తించి తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏఆర్సీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, అధికారుల చేతులమీదుగా ఉత్తమ అవార్డు పొందడం పట్ల తనకు ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పటికి తాను రెండుసార్లు ఉత్తమ అవార్డు గెలుచుకున్నానని పేర్కొన్నారు. ఈ వార్డులతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. మరింతగా కష్టపడి ప్రజలకు నీటి కష్టాలు ఏర్పడకుండా కృషి చేస్తానని తెలిపారు. అవార్డు దక్కినందుకుగాను వార్డ్ కౌన్సిలర్లు, అధికారులకు, ప్రజలకు సైదులు కృతజ్ఞతలు తెలిపారు.



ముగిసిన రెండవ విడత నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గత రెండేళ్లుగా సాగుతున్న ప్రక్రియ, గత నెల 24, 25, 26 తేదీల్లో జరిగిన న్యాక్ సభ్యుల పరిశీలన అనంతరం ఎంజీయూకి బి ప్లస్ గ్రేట్ ప్రధానం చేసిన విషయం విధితమే. నాక్ బృందం పరిశీలన విశ్వవిద్యాలయానికి లభించిన గ్రేడ్, సానుకూలతలు, ప్రతికూలతలు కార్యాచరణ అంశాలపై శుక్రవారం సమీక్ష సమావేశం కులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఐక్యూ ఏసి డైరెక్టర్ డాక్టర్ కౌతా శ్రీదేవి అధ్యాపకులకు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్‌కు సమర్పించిన ఏడు అంశాల రిపోర్టును, ఆయా అంశాల్లో సాధించిన మార్కులను సవివరంగా వివరించారు. మొత్తంగా ఏడు అంశాల్లో ప్రధానమైన విద్యా ప్రమాణాలు, పాఠ్యాంశాల ప్రణాళికలు, మూల్యాంకనం, సాంకేతికత వినియోగం, మౌలిక సదుపాయాలు వంటి అంశాల్లో అత్యుత్తమమైన స్కోరు సాధించినట్లు తెలియజేశారు. పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, సమాజంతో అనుసంధానం, సమకాలీన అంశాలపై చర్చలు సింపోసియములు వర్క్ షాపులు, పూర్తిస్థాయిలో విద్యార్థుల చేరికలు వంటి అంశాల్లో మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సభ్యుల పరిశీలన వారి ప్రాయాలను అధ్యాపకుల ముందు ఉంచి వివరించారు. ఎక్కువ శాతం కాంట్రాక్ట్ అధ్యాపకులపై ఆధారపడటం, రెగ్యులర్ అధ్యాపకులు ఉన్నప్పటికీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కేడర్లో మాత్రమే అధికులు ఉండడం, పరిశోధనలు, పూర్వ విద్యార్థుల వ్యవహారాలు, ఉమ్మడి జిల్లాతో పాటు హైదరాబాదుకు అతి సమీపంగా ఉన్నందున వివిధ పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలు అవసరమని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే మెరుగైన ఫలితాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయానికి మరింత మెరుగైన ఫలితాలను రాబట్టే అన్ని అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. అధ్యాపకులు విధిగా పరిశోధనలను గైకొని ఐదు సంవత్సరాలలో సమిష్టి కృషితో మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఐక్యూ ఏసీ సభ్యులను, ఇతర అన్ని కమిటీ సభ్యులను పేరుపేరునా వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓ ఎస్ డి ఆచార్య అలవాల రవి, పాలకమండలి సభ్యులు డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, డాక్టర్ ఆకుల రవి, ప్రిన్సిపాల్ ఆచార్య అన్నపూర్ణ, డాక్టర్ అరుణప్రియ, ఆచార్య రేఖ, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్ ఇతర అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళలకు సత్కారం

నకిరేకల్ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నకిరేకల్ పట్టణంలో పట్టణ ప్రగతి నివేదన కార్యక్రమంలో పట్టణ స్వచ్ఛతను సాధించేందుకు కృషి చేస్తు తడి చెత్త (కిచెన్ వేస్ట్) చే కంపోస్ట్ తయారు చేసుకుని మొక్కల పెంపకానికి వినియోగిస్తున్నందులకు కనుకుంట్ల కోకిల, యానాల భాగ్యలక్ష్మి, కందగట్ల శ్వేత, కందాళ స్వప్న, కందిమళ్ళ స్వరూప, అబ్బగోని రామేశ్వరి, బొళ్లం మంజుల ను నకిరేకల్ పురపాలక సంఘము ధ్రువీకరణ పత్రంతో సత్కరించారు. స్వచ్ఛత ఉద్యమం లో పనిచేస్తున్న కనుకుంట్ల విద్యా సాగర్ రెడ్డి ని నకిరేకల్ పట్టణ స్వచ్ఛ ప్రచారకుడి(బ్రాండ్ అంబాసిడర్)గా నియామక పత్రం అందజేశారు.

అనుమతులు లేని పాఠశాలలను రద్దు చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రయివేట్ పాఠశాలలను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండమల్లేపల్లి, పీఏ పల్లి మండలాలలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు జిల్లా విద్యాశాఖ అధికారుల అనుమతులు లేకుండానే పాఠశాలను ఏర్పాటు చేసుకొని నడుపుతున్నారని తెలిపారు. ఇలాంటి పాఠశాల పైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని రద్దు చేయాలని కోరారు.

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ కార్యాలయం పల్లా పర్వతరెడ్డి భవన్లో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారి ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పిఆర్సి ప్రకారం వేతనాలు రూ.19 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. జీపీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 20వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం ఆర్డిఓ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకటరాములు, మండల కార్యదర్శి అలముని మల్లయ్య , వీరయ్య, ఎర్ర వెంకటమ్మ, జంగమ్మ, చింతపల్లి బాలరాజ్ ,కొండపల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలకు అతీతంగా వార్డుల అభివృద్ధి

నవతెలంగాణ-చండూర్

చండూరు మున్సిపల్ వార్డులో పార్టీలకతీతంగా అన్ని వార్డులు అభివృద్ధి చేయాలని చండూరు పాలకవర్గం కౌన్సిలర్లు అన్నారు. శుక్రవారం స్థానిక భవాని ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపల్ పట్టణంలో దవఖాన అభివృద్ధి, పార్కులు ప్రారంభం కాలేదని, మిషన్ భగీరథ నీళ్లు, పలు వార్డులలో అభివృద్ధి పనులు జరగలేదన్నారు. కౌన్సిలర్ల మధ్య సఖ్యత లేకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా కనబడుతుంది. ఇదిలా ఉండగా వచ్చిన మహిళా సంఘం సభ్యులు ఈ మీటింగ్ వల్ల మాకు ప్రయోజనం ఏముంది అంటూ అనుకుంటూ మహిళలు మీటింగ్ ఉండి వెళ్ళిపోయారు. దీంతో ఎవరి లొల్లి వారిదే అన్నట్టుగా కనబడింది. ఈ కార్యక్రమంలో సీఈవో, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్, కౌసర్లు కోడి వెంకన్న, అనపర్తి శేఖర్, కొండేటి యాదయ్య, గుంటి వెంకటేశం, కీర్తి సంజయ్, చిలుకూరి రాధిక శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో పట్టణ ప్రగతి అద్భుత ఫలితాలు

- పట్టణ ప్రగతి దినోత్సవంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- బైపాస్ నుండి గడియారం భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-నల్లగొండ

స్వరాష్ట్రంలో ప్రారంభించిన పట్టణ ప్రగతి కార్యక్రమం అద్భుత ఫలితాలను ఇస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ కళాభారతి ఆవరణలో పురపాలక శాఖ ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు టిఆర్ఎస్ కౌన్సిలర్లు, వార్డుల నాయకులు మంత్రికి స్వాగతం పలుకుతూ మర్రిగూడ బైపాస్ నుండి గడియారం సెంటర్ వరకు భారీ మోటార ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వివిధ పనుల కోసం మున్సిపాలిటీలకు దండిగా నిధులు విడుదల చేసిందన్నారు. ఆ నిధులతో 10శాతం గ్రీన్ బడ్జెట్, వెన్, నాజ్‌వెజ్ మార్కెట్లు, మినీట్యాంక్ బండ్, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, పబ్లిక్ టాయిలెట్లు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు తదితర నిర్మాణాలను చేపట్టారని పేర్కొన్నారు. పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించింద న్నారు. ఇందులో భాగంగా నాలుగు విడుతల్లో నల్లగొండ పట్టణంలో 47.08 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని దీంతో రూ. 990.40 లక్షలతో 13 నర్సరీలు, 34 పట్టణ ప్రకృతి వనాలు, 15 పారులు, 51.35 కిలోమీటర్ల రెవెన్యూ మీడియం ఎంలాంప్ ప్లాంటేషన్ చేపట్టారు. రూ. 410.90 లక్షలతో 63 ఓపెన్ జిమ్‌లు, 6 వార్డుల్లో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణ రాక ముందు మున్సిపాలిటీల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండేదని వీధులన్నీ చెత్తమయంగా దర్శనమిచ్చేవని తెలిపారు. వర్షం వస్తే మురుగు కాల్వలు నిండి ఇండ్లల్లోకి నీరు వచ్చే పరిస్థితి జరిగిందన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో కేవలం 200 మంది కార్మికులు మాత్రమే ఉండి, చెత్త తీసుకెళ్లేందుకు 48 వార్డులకు 50 వాహనాలు మాత్రమే ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోని వాహనాలను 105కు పెంచడంతో పాటు పారిశుధ్య సిబ్బందిని సైతం 700 మదికి పెంచి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని తెలిపారు. శేషమ్మ గూడెంలో 22 ఎకరాల్లో కంపోస్ట్ షెడ్డు ఏర్పాటుచేసి పట్టణం నుంచి వచ్చే తడి పొడి చెత్తను వేరుచేసి ఎరువుగా మార్చేందుకు డీఆర్‌సీసీ ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీల్లో వైకుంఠధామాలు నిర్మించిందన్నారు నల్లగొండ మున్సిపాలిటీలో మొత్తం 13 వైకుంఠధామాలను అభివృద్ధి చేశి దాంతో పాటు పార్థీవ దేహాలను అంత్యక్రియలకు తరలించేందుకు నాలుగు వైకుంఠరథాలను సైతం ఏర్పాటు జరిగిందని అన్నారు. రూ.27.27 లక్షలతో రెండు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారు. 53.75 కిలోమీటర్ల రోడ్లు, 94.56 కిలోమీటర్ల డ్రైనేజీ, ఐదు జంక్షన్లు, 13 పారులు, 6 కమ్యూనిటీ హాళ్లను నిర్మించి దీంతో పాటు బీట్ మారెట్‌లో రూ.7.7 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మారెట్ . రూ. 250 లక్షలతో వల్లభరావు చెర్వును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, కమీషనర్ కె.వి. రమణాచారి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్రెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలోని కేతపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు కార్యకర్తలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వడ్డె గణేష్, చింత తేజ, బంటు వెంకటేష్, పన్నస్ రాకేష్, వడ్డె నాగరాజు, వడ్డె ప్రసాద్, వడ్డె శివ, బంటు వెంకటేష్, కర్రు నాగరాజు, వడ్డె నరేష్ తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలో రూ 25 లక్షలతో నిర్మించే ముదిరాజ్ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాదనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ముదిరాజులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ఆర్థిక సాయం అందించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చేతివృత్తిదారులకు ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సాయం కల్లుగీత కార్మికులకు కూడా ఇవ్వాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుల్ల అచ్చాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కల్లు గీత కార్మిక సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇతర చేతి వృత్తి దారులతోపాటు కల్లుగీత కార్మికులు కూడా లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం అర్హులైన వాళ్లు, గుర్తింపు కార్డులు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం, కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం ఆలస్యం అవుతున్నందున ప్రభుత్వం దరఖాస్తులు పెట్టుకునే గడువు తొలగించాలని కోరారు. ఈ సమావేశానికి కల్లు కార్మిక సంఘం మండల నాయకులు ఉడుగు సత్తయ్య, అధ్యక్షత వహించగా సంఘం నాయకులు గుణగంటి కృష్ణయ్య, బూరుగు శ్రీను, నాగయ్య, వెంకన్న, యాదయ్య, సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వెంకయ్య

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఉత్తటూర్ మధిర గ్రామమైన పిల్లిగూడెం గ్రామానికి చెందిన ఏనుగుల ప్రతాప్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మధవరపు మంగారావు లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య నాయకులు వేదాసు శ్రీధర్ వారి కుటుంబాలను కలుసుకొని ఆర్థిక సహాయం అందించి, పరమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు శరత్ చంద్రర్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షడు గుండా జలంధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పోతుల మత్స్యగిరి, దాసరి లింగయ్య, మల్లెబోయిన లింగయ్య, స్వామి, రవి, అంజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు, మహేష్, లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆగిన వాహనాల నుండి డీజిల్ దొంగతనం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో హైదరాబాద్ నాగార్జునసాగర్ ప్రధాన రహదారిలో హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో నిలిపిన వాహనాల నుండి డీజిల్ దొంగతనం చేసిన సంఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. వాహనదారులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తమ వాహనాలను హెచ్పీ పెట్రోల్ బంకులు అర్ధరాత్రి వేళ తమ వాహనాలను నిలిపి రాత్రిపూట సేద తీర్చుకుంటున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు నిద్ర లేవగానే తమ వాహనాల నుండి డిజిటల్ ట్యాంకులను తాళాలు పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు లక్ష రూపాయలు విలువ చేసే డీజిల్ దొంగలించారని వాహనదారులు వాపోతున్నారు. పెట్రోల్ బంక్ లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉన్నప్పటికీ వాహనాలు నుండి డీజిల్ ఎలా దొంగలిస్తారని పెట్రోల్ బంక్ యజమాని అడగగా మాకు ఎలాంటి సంబంధం లేదని సమాధానం దాటవేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి గత్యంతరం లేక స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు.



అభివృద్ధికి ఆమడ దూరంలో నకిరేకల్

నవతెలంగాణ-నకిరేకల్

రోజురోజుకు విస్తరిస్తున్న నకిరేకల్ పట్టణ అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని నకిరేకల్ , చిట్యాల పట్టణాలను విధ్వంసం చేసి పట్టణ ప్రగతి దినోత్సవం నిర్వహించడం సమంజసమా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధి లేక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేక పేదరికంలో మగ్గుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతు సాతి క్రెడిట్ కార్డ్‌తో..తాకట్టు లేని పంట ఋణాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైతు సాతి క్రెడిట్ కార్డ్‌తో..తాకట్టు లేని పంట ఋణాలు: పొందవచ్చు అని హెచ్డిఎఫ్సి బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో గల రైతు వేదికలో రైతు సాతి క్రెడిట్ కార్డ్‌తో ప్రయోజనాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సాతి క్రెడిట్ కార్డ్‌తో తాకట్టు లేని పంట ఋణాలు పొందవచ్చు అని చెప్పారు.అధిక వడ్డీ కి బయట తీసుకొన్న అప్పులుతిరిగి చెల్లించుకొనుట కొరకు. అవకాశం ఉందన్నారు. రైతులకు ఆకర్షణీయమైన వడ్డీ రేటు,ఉచిత సేవింగ్స్ అకౌంట్ ,రెండు లక్షల ప్రమాద భీమా సదుపాయం.,పంట ఆదాయం ఆదారిత వడ్డీ చెల్లింపు సదుపాయం ఉన్నదని రైతులకు వివరించారు.సాతి క్రెడిట్ కార్డ్ పొందడానికి సులభ తరమైన డాక్యుమెంటేషన్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐ.డి. కార్డు, 2 ఫోటోలు, పట్టా పాస్బుక్ ఫోటో కాపి, సే వింగ్స్ ఖాతా స్టేట్మెంట్ జతపరిచితే సాతి క్రెడిట్ కార్డ్ పొందవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, రైతు విస్తరణ అధికారి చర్లపల్లి శిరీష, జాన్ రెడ్డి, కొమ్ము గిరి, భరత్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కష్టపడి చదివి విద్యార్థులు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆర్సిఓ హెచ్. అరుణ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని ఇమాంపేటలో గల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో విద్యా సంవత్సరం 2023లో పదవ తరగతిలో 10 జీపీఏ, ఇంటర్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కోదాడ అన్వేషిత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి. ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.